# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 21-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:21 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### నిజంగా దేవుడిలా వచ్చి కాపాడాడు...

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు కుప్పకూలాయి.



### మత కల్లోలాలు జరగాలని

## కాంగ్రెస్ చూస్తోంది

- వక్ఫ్ బిల్లుకు వ్యతిరేక ఆందోళనల వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని ఆరోపణ
- వక్ఫ్ ఆస్తులను మజ్లిస్ పార్టీ దోచుకుందని వ్యాఖ్యలు
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. వక్ఫ్ ఆస్తులు కొల్లగొట్టిన బడా చోర్ నేతలకు రేవంత్ రెడ్డి మద్దతు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనల వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని ఆరోపించారు. మత కల్లోలాలు జరగాలని కాంగ్రెస్ చూస్తోందని మండిపడ్డారు. వక్ఫ్ ఆస్తులను మజ్లిస్ పార్టీ దోచుకుందని, వక్ఫ్ భూములతో ముస్లింలకు ఏం లాభం చేకూర్చారో చెప్పాలని బండి సంజయ్ నిలదీశారు.

# రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి

# అవకాశాల కల్పనే ధ్యేయం

- జపాన్ లో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బృందం
- రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా పర్యటన
- టెర్న్, రాజ్ గ్రూప్ అనే రెండు ప్రముఖ సంస్థలతో వేర్వేరుగా అవగాహన ఒప్పందాలు








హైదరాబాద్,ఏప్రిల్20,(నిజం చెపుతాం)తెలంగాణకు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం జపాన్‌లో పర్యటిస్తోంది. రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా సాగుతున్న ఈ పర్యటనలో భాగంగా బృందం ఇప్పటికే పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది, ప్రముఖ సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది.యువతకు విదేశాల్లో, ముఖ్యంగా జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. జపాన్‌కు చెందిన టెర్న్, రాజ్ గ్రూప్ అనే రెండు ప్రముఖ సంస్థలతో వేర్వేరుగా అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల ద్వారా ఆరోగ్య సంరక్షణ రంగంలో 200, ఇంజినీరింగ్ రంగంలో 100, పర్యాటక రంగంలో 100, నిర్మాణ రంగంలో 100 చొప్పున మొత్తం 500 ఉద్యోగావకాశాలు లభించనున్నాయని అధికారులు తెలిపారు.తెలంగాణ బృందం తమ పర్యటనలో భాగంగా కితాక్యూషూ నగరాన్ని సందర్శించింది. అక్కడ నగర మేయర్ కజుహిసా టకేచీతో సమావేశమైంది. ఒకప్పుడు తీవ్ర కాలుష్యంతో సమస్యలను ఎదుర్కొని, నేడు పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన కితాక్యూషూ నగరం సాధించిన ప్రగతిని, అమలు చేసిన ప్రణాళికలను బృందం అధ్యయనం చేసింది. ఈ సందర్భంగా మురసాకి రివర్ మ్యూజియం, ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం, ఎకో టౌన్ సెంటర్‌లను కూడా సందర్శించారు.ప్రస్తుతం కొనసాగుతున్న ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ బృందం మరో రెండు రోజుల పాటు జపాన్‌లో ఉండనుంది. మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం లక్ష్యంగా మరిన్ని సమావేశాలు, చర్చలు జరపనున్నారు.

# టీజీఎస్ఆర్టీసీలో

# 3వేలకుపైగా ఉద్యోగాలు..

- ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం
- త్వరలోనే 3,038 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ
- మహాలక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశాం
- మంత్రి పొన్నం ప్రభాకర్




హైదరాబాద్,ఏప్రిల్20,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో భారీగా ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. త్వరలోనే ఆర్టీసీలో 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 3,038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని. త్వరలోనే నోటిఫికేషన్ వేయడంతోపాటు సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామని మంత్రి పొన్నం ఈ సందర్భంగా గుర్తు చేశారు. తద్వారా ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని, ఇప్పటి వరకు ఆర్టీసీలో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని మంత్రి పొన్నం తెలిపారు. అంతేగాక, మహాలక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామన్నారు. ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్టీసీ సన్నద్ధమైందని మంత్రి పొన్నం తెలిపారు. మొత్తం 3,038 ఉద్యోగాల్లో 2,000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ పోస్టులు, 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) పోస్టులు, 114 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానికల్) పోస్టులు, 25 డిపో మేనేజర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టులు, 18 అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ పోస్టులు, 23 అసిస్టెంట్ ఇంజినీర్ (సివిల్) పోసులు 11 సెకన్ ఆఫీసర్ (సివిల్) పోసులు 6 అకౌంట్ ఆఫీసర్స్ పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ పోస్టులు ఉన్నాయని వివరించారు.

# ఏపీ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

- 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్
- పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసిందన్న మంత్రి లోకేశ్
- ఈ మేరకు 'ఎక్స్' వేదికగా నారా లోకేశ్ పోస్ట్

ఏపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రంలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసిందని మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఈ మేరకు నోటిఫికేషన్ షెడ్యూల్‌ను కూడా ఆయన పంచుకున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని లోకేశ్ పేర్కొన్నారు. దరఖాస్తు పోర్టల్స్ (%https:// cse.ap.gov.in, https:// apdsc.apcfss.in%)తో పాటు సజావుగా దరఖాస్తు ప్రక్రియ కోసం ఒక




వీడియోను షేర్ చేశారు. ఈ సందర్భంగా ఆశావహులందరికీ మంత్రి లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది

- ప్రతీకార రాజకీయాల్లో భాగంగానే ఈడీ చార్జిషీటులో సోనియా, రాహుల్ పేర్లు పెట్టారన్న ఖర్గే
- ఎవరిపై కేసులు నమోదు చేసినా భయపడేది లేదని స్పష్టీకరణ
- యంగ్ ఇండియన్ సంస్థ షేర్లు, ఆస్తులు లేదా లాభాలను ఎవ్వరూ తీసుకోలేదని, బదిలీ కూడా చేసుకోలేదని వెల్లడి

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లను నేషనల్ హెరాల్డ్ కేసు ఛార్జ్‌షీట్‌లో ఈడీ నమోదు చేసిన విషయం విదితమే. దీనిపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. పార్టీ జనరల్ సెక్రటరీలు, ఇంచార్జీల సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ ప్రతీకార రాజకీయాల్లో భాగంగానే ఈడీ ఛార్జ్‌షీట్‌లో సోనియా,



రాహుల్ పేర్లను పేర్కొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో పెద్ద కుట్ర ఉన్నట్లు తెలుస్తోందన్నారు.

### అత్యున్నత న్యాయస్థానంపై బీజేపీ నేతలు

# నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ విమర్శలు

- సుప్రీంకోర్టుపై కొనసాగుతున్న బీజేపీ ఎంపీల దాడి
- అవి వారి వ్యక్తిగత వ్యాఖ్యలని.. వాటితో పార్టీకి సంబంధం లేదన్న నడ్డా
- ఇలాగైతే పార్లమెంటును మూసేయవచ్చంటూ బీజేపీ ఎంపీల వ్యాఖ్య..
- తమకు సంబంధం లేదన్న ఆ పార్టీ చీఫ్ నడ్డా

సుప్రీంకోర్టుపై బీజేపీ నేతల దాడి కొనసాగుతోంది. ఆ పార్టీ ఎంపీలు నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ చేసిన సంచలన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందించారు. అవి వారి వ్యక్తిగత అభిప్రాయాలని, పార్టీకి ఏమాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. "న్యాయ వ్యవస్థ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ చేసిన వ్యాఖ్యలతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. అవి వారి వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. వాటిని సమర్థించడం కానీ, అంగీకరించడం కానీ చేయబోం. వారి వ్యాఖ్యలను పార్టీ పూర్తిగా ఖండిస్తోంది" అని నడ్డా ఎక్స్ ద్వారా స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయవద్దని పార్టీ నేతలను ఆదేశించినట్టు తెలిపారు. న్యాయ వ్యవస్థను బీజేపీ గౌరవిస్తుందని నడ్డా పునరుద్ఘాటించారు. భారత ప్రజాస్వామ్య నిర్మాణంలో అది అంతర్గత భాగమని నడ్డా చెప్పారు. భారత రాజ్యంగాన్ని కాపాడటంలో అవి బలమైన పునాదులని వివరించారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే శనివారం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టే చట్టాలు



చేస్తే ఇక పార్లమెంటుతో పనేముందని, దానిని మూసుకోవడం మేలని ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. అంతేకాదు, దేశంలో పౌరయుద్ధం సంభవిస్తే అందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖన్నానే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

# విశాఖ మేయర్

# పీఠం కూటమి కైవసం..

- విశాఖ మేయర్ పై పెట్టిన అవిశ్వాసంలో కూటమి ఘన విజయం
- మేయర్ పదవి కోల్పోయిన వైసీపీ
- ఎక్స్ వేదికగా స్పందించిన వైసీపీ అధినేత వైఎస్ జగన్
- చంద్రబాబు దుర్మార్గపు రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యం అంటూ మండిపాటు

విశాఖ వైసీపీకి కూటమి నేతలు షాక్ ఇచ్చారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)ను వైసీపీ కోల్పోయింది. జీవీఎంసీ వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై కూటమి నేతలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో విశాఖ మేయర్ పీఠం కూటమి వశమైంది. దీనిపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేస్తూ, గూండాయిజం చేస్తూ,



ప్రలోభాలు, బెదిరింపులకు దిగి విశాఖపట్నం మేయర్‌గా ఉన్న బీసీ మహిళను పదవి నుంచి దించేయడం, మీరు చేస్తున్న దుర్మార్గపు రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యం అని దుయ్యబట్టారు.

# సర్వన్న సంకల్పం.... వెల కట్టలేనిది....

**- మరణానంతరం తన మృత దేహాన్ని వైద్య కళాశాలకు అప్పగిస్తూ,హామీ పత్రం అందజేత...**

**- సన్మాణించిన పలువురు పెద్దలు ...**

ఆలేరు ఏప్రిల్ 20 (నిజం చెపుతాం)సమాజంలో సేవ చేయడం కన్నా గొప్ప అనుభూతి ఏది లేదని,సేవ చేయడం ద్వారా మన మనస్సుకు ఆనందం,సంతృప్తి కలుగుతుందనీ,తెలంగాణ రాష్ట్ర నేత్ర,అవయవ,శరీర దాతల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు చెందిన సీనియర్ సిటిజన్ మొరిగాడి సర్వయ్య తన మరణానంతరం భౌతిక దేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అప్పగిస్తూ హామీ పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ సమాజ హితం కోసం,తమ కుటుంబ సభ్యులను ఒప్పించి,వైద్య విద్యార్థుల ప్రయోగాల కోసం,సర్వన్న తన శరీరాన్ని స్వచ్ఛందంగా దానం చేయడం అభినందించాల్సిన విషయం అన్నారు.ప్రతి ఒక్కరూ సామాజిక స్ఫూర్తి తో తమ కండ్లను,అవయవాలను,శరీరాన్ని భావి తరాల వైద్యులను తయారు



చేసేందుకు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు,సీనియర్ జర్నలిస్టు మొరిగాడి మహేష్,ముల్లెక్కల రవి కుమార్,చింతకింది వెంకటేష్,సీస సాయి కుమార్,మొరిగాడి బొంద య్య,మొరిగాడి అజయ్ కుమార్,చింతపండు వెంకటేష్,శ్రీకాంత్,జయమ్మ తదితరులున్నారు.

# ప్రతి పల్లెలో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యం

**- గులాబీ రజతోత్సవం తెలంగాణ కుంభమేళా సాక్షాత్కారం**

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్**

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్20,(నిజం చెపుతాం):ప్రతి పల్లెలో గులాబీ జెండా ఎగరవేయమే మా లక్ష్యం గులాబి రజితోత్సవం మరో తెలంగాణ కుంభమేళా సాక్షాత్కారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నీళ్ల లింగస్వామి గౌడ్.కేసీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన మరో తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నమని కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణకు మళ్లీ వెలుగులు తీసుకొస్తామన్నారు.బిఆర్ఎస్ రజతోత్సవ సభతో తెలంగాణ కుంభమేళా ఎలా ఉంటుందో యావత్ చూడబోతోంది అని నిండు పున్నమి లాంటి కేసీఆర్ పాలనను మళ్లీ తెస్తామన్నారు.తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పాలనను తెస్తామని రజతోత్సవ సభ సాక్షిగా ఉ



ద్యమానికి పునరంకితమౌతామని,తెలంగాణ ప్రతి పల్లె నుంచి వేలాదిగా అలిగావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# ఫెయిత్ విల్లా క్రిస్టియన్ చర్చిలో ఈస్టర్ పండుగ

నకిరేకల్ ఏప్రిల్ 20( నిజం చెపుతాం) ఆదివారం నకరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని ఫెయిత్ విల్లా క్రిస్టియన్ చర్చ్ లో రామన్నపేట చిట్యాల నార్కెట్ పల్లి కట్టంగూర్ నకిరేకల్ కేతపల్లి మండలాల క్రైస్తవులందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపి క్రైస్తవులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చీకటి మీద వెలుగు విజయం మరణం మీద జీవనం విజయం అన్న సత్యాన్ని తెలియజేసిన యేసుప్రభు అని గుర్తు చేస్తూ మరొకసారి క్రైస్తవుల సోదరీ సోదరీమణులకు అందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ రవీందర్ పీటర్ సంతోష్ కే భాస్కర్ పి పాండు ఎస్ నాగరాజు చేనిక్య సతీష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు



# బాధితుడికి ఆర్థిక సాయం అందజేసిన పరమేష్ గౌడ్

రాజపేట,ఏప్రిల్ 20(నిజంచెపుతాం) రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కాసుల బాలస్వామి అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా, విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు,సామాజికవేత్త జెల్ల పరమేష్ గౌడ్ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జెల్లా పరమేష్ యువసేన సభ్యులు జెల్లా కరుణాకర్,కొత్తపల్లి ప్రసాద్,ప్యాట నగేష్ ,ఓరుగంటి నాగరాజు,భోగ కమలాకర్,పవన్,సందీప్,రాజు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకుని జన్మదిన వేడుకలు

తుర్కపల్లి, ఏప్రిల్ 20(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు గూగులాతు దూప్సింగ్ నాయక్ 40 వసంతాలు పూర్తి చేసుకుని 41 జన్మదిన సందర్భంగా వారి చిన్ననాటి మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో దత్తాయిపల్లి చౌరస్తా లో కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కూచిపూడి డాన్స్ లో గిన్నిస్ వరల్డ్ సాధించిన వైష్ణవి

**- అభినందించిన కిడ్స్ వరల్డ్ ది మోంటోస్సోరి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రావు,ప్రిన్సిపల్ కె.సరిత**

హైదరాబాద్,ఏప్రిల్20,(నిజం చెపుతాం):హైదరాబాద్‌లోని జిల్లెలగూడలోని కిడ్స్ వరల్డ్ మాంటిస్సోరి పాఠశాలకు చెందిన వైష్ణవి ఆనందపు,వాగ్దేవి నృత్య అకాడమీకి చెందిన నాట్యగురువు ఎం కృష్ణ ప్రియ విద్యార్థిని భరత్ డ్యామీ ఆర్ట్‌సీసన్‌లో నిర్వహించిన కూచిపూడి కళావైభవం మహాబృంద నాట్యకళా కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ రికార్డు సాధించారు.డిసెంబర్ 24,2023న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో భారతదేశంలోని ఎనిమిది ప్రధాన శాస్త్రీయ నృత్య రూపాలలో కూచిపూడి నాల్గవదిగా గిన్నిస్ ప్రపంచ రికార్డులచే గుర్తించబడింది మరియు నమోదు చేయబడింది.ఆమెకు గిన్నిస్ వరల్డ్ మరియు కళాకారు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ రెండు ప్రధానం చేయబడ్డాయి.ఈ నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం చాలా సంతోషం వ్యక్తం



చేశారు.కిడ్స్ వరల్డ్ మౌంటస్సోరి కరస్పాండ్ శ్రీనివాస్ రావు,ప్రిన్సిపల్ కే సరిత వారి స్కూల్ యొక్క విద్యార్థి వైష్ణవి గిన్నిస్ వరల్డ్ ఇన్ కూచిపూడి డాన్స్ 2025 లో అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు,పాల్గొన్నారు.

# డిండి మండల కేంద్రంలో భారీ వర్షం

డిండి ఏప్రిల్ 20, నిజం చెబుతాం :డిండి మండల కేంద్రంలో నేడు భారీ వర్షం వడగండ్లతో కురిసింది రహదారి వెంబడి చెట్లు తెగిపాడడము జరిగింది చాలా చోట్ల ఎదురు గాలులతో వర్షము పడడముద్వారా చెట్లు విరగడము రేకుడు ఇండ్ల పై కప్పులు దుకాణలాయందు భారీ నీటితో ప్రజలు చాలా ఇబ్బందులకు గురికావడము జరిగింది.డిండి రహదారి వెంబడి ఉన్నటువంటి మదీనా మసీదు పై రేకులు దుకాణల రేకులు, ఇంటి పై కప్పులు తెగిపడినందున భారీ నష్టము కలిగినదాని మదీనా మజీద్ అధ్యక్షులు షేఖ్ ఇస్మాయిల్ ఒక ప్రకటనలో తెలియపరిచిన్నారు.





# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి..

యాదగిరిగుట్ట,ఏప్రిల్20 (నిజంచెపుతాం) వరంగల్ జిల్లాలో ఈనెల 27 న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం బీఆర్ఎస్ మండల నాయకుడు కర్రె చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సారథ్యంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఆదేశానుసారం గ్రామంలో గోడ పోస్టర్లు అంటించారు.మల్లపురం గ్రామం నుంచి పెద్దఎత్తున రజతోత్సవ సభకు తరలి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో దుద్దురు సిద్ధులు,పారుపల్లి మైసిరెడ్డి,గోపి విజయ్,గవ్వల నవీన్,నితిన్,భూషోల్ల స్వామి,కర్రె మధు, తంబడి బాల నరసయ్య,కర్రె మధు తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్ వి,బిఆర్ఎస్ వై

**- మహా పాదయాత్ర చేసిన నాయకులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 20,(నిజం చెపుతాం):బిఆర్ఎస్వి,టిఆర్ఎస్ వై,మునుగోడు నియోజకవర్గ నాయకులు మహా పాదయాత్ర చెయ్యడం చరిత్ర అనినిప్పులు కురిసే ఎండను సైతం లెక్కచేయకుండా కెసిఆర్,మీద బిఆర్ఎస్



పార్టీ పై మీకు ఉన్న అభిమానాన్ని వెలకట్ట లేము అని మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కొనియాడారు.రానున్న రోజుల్లో పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీ మోస పుర్వక అమలు కానీ గ్యారెంటీలను ఎండగట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు, పాల్గొన్నారు.

# బీజేపీ మండల స్థాయి ఎన్నికల కమిటీ సమావేశం

యాదగిరిగుట్ట, ఏప్రిల్20(నిజంచెపుతాం)భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట మండల స్థాయి కమిటీ ఎన్నికల సమావేశం ఆదివారం బీజేపీ మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి జిల్లా కార్యదర్శి వేముల నరేష్ పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ. త్వరలో మండల కమిటీని నియమిస్తామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదురి అచ్చయ్య, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీర్ కిషన్ నాయక్,జిల్లా కౌన్సిల్ మెంబర్ గందమల్ల మహేష్, సుబ్బురి వీరాస్వామి,మాజీ మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యనారాయణ, కళ్లెం శ్రీనివాస్, ఆనంద్ గౌడ్,నారాయణ,ఏలూరి



సత్యనారాయణ,భరత్, దొమ్మట రాజు,బాలచారి,నర్సింహులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ నారాయణపురం మండల అధ్యక్షుడు నర్రి నరసింహ్మా**

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్20,(నిజం చెపుతాం):బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ సంస్థాన్ నారాయణపురం మండలం అధ్యక్షులు నర్రి నరసింహ్మా పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి



ప్రజలకు వాగ్దానాలు చేసి నేడు వాటిని తీర్చలేక ప్రజలను మభ్య పెడుతున్నటువంటి విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలియజేశారు.ఈ సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్లో జరిగే భారీ బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పెద్ద ఎత్తున సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# ఏప్రిల్ 24 న జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**- ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి.**

తొర్రూరు ఏప్రిల్ 20(నిజం చెప్పుతాం)కేంద్రంలోని బీజేపీ మోడీ సర్కార్ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 24న జిల్లా కేంద్రంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు హోమ బిక్షపతిలి అన్నారు. ఏఐటిసి, సిఐటియు, టి యు సి ఐ తొర్రూర్ డివిజన్ జాయింట్ సమావేశం తొర్రూర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో బిక్షపతి మాట్లాడుతూ మహబూబాబాద్ లోని మాచర్ల జగన్నాథం భవన్లో కార్మిక సంఘాల ఐక్య జిల్లా సదస్సు జరగనుందని అన్నారు. ఈ సదస్సుకు జిల్లావ్యాప్తంగా వివిధ మండలాల నుండి అన్ని వర్గాల కార్మికులు హాజరుకానున్నారని ఆయా సంఘాల రాష్ట్ర బాధ్యులు ముఖ్య వక్తలుగా వస్తారని ఆయన తెలిపారు. మోడీ సర్కార్ కార్మిక చట్టాలను సవరించి కార్పొరేట్ కంపెనీల కనుక్కునంగా తమ విధానాల రూపొందిస్తుందని. నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని అన్నారు. మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సన్నాక సదస్సు కు కార్మిక వర్గం అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని



టియుసిఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి కోరారు. సిఐటియు మండల కార్యదర్శి జమ్మల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం లక్ష్మణ్, టి యు సి ఐ తోరూర్ ఏరియా కమిటీ అధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య, వెంకన్న, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ బాక్స్ అందజేత

డిండి ఏప్రిల్20, నిజంచెపుతాం : డిండి మండల కేంద్రంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎవరు మరణించిన పదివేల ఆర్థిక సహాయం అందిస్తు అందరి మన్ననలు పొందుతూ మంచి పేరు తెచ్చుకుంటున్న చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో దానిలో భాగముగా దానితోపాటు ఫ్రీజర్ బాక్స్ ఇవ్వాలని ఒక దుఢ సంకల్పంతో సభ్యులతో చర్చించగా ఇందులో ఉన్నటువంటి సభ్యుడు అయినా లిటిల్ మాస్టర్ స్కూల్ అధినేత శ్రీ పులిగిల్ల తిరుపతిరావు వారి నానమ్మ గారి పేరు మీద 60000 రూపాయల విలువచేసే టీజర్ బాక్స్ చేయూత ఫౌండేషన్కు ఇవ్వడం జరిగింది. ఎంతోమంది సహకారంతో ఈ యొక్క చేయూతఫౌండేషన్ కొనసాగుతుంది. మరణించిన వారికి పదివేల ఆర్థిక సహాయంతో పాటు ఫ్రీజర్ బాక్స్ ను ఉచితంగా అందిస్తామని చేయూత ఫౌండేషన్ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపతిరావు, రమేష్, శ్రీను ,శ్రీనివాస్ గౌడ్, ఏటి కృష్ణ, శైలేష్, కోట్ర




మధు, పున్న దినేష్, గౌస్,అబ్దుల్ ఖయ్యాం, కే వేణు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు చూడాల్సిన పోలీసులు, కాంగ్రెస్ ప్రచారకర్తలుగా పని చేస్తున్నారు

**- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 20: శాంతి భద్రతలు చూడాల్సిన పోలీస్ అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రచారకర్తలుగా పని చేస్తుంటే,కాంగ్రెస్ కార్యకర్తలు తెల్ల ముఖం వేసుకుని చూస్తున్నారని ఏద్దేవా చేసిన భూపాలపల్లి మాజీ ఏమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆదివారం భూపాలపల్లి మండలం నేరేడుపల్లి, వజీనేపల్లి,గొర్లవీడు గ్రామంలో రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయడం కొరకు ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. నాడు తెలంగాణ రాష్ట్రం పై ఆంధ్రపాలకుల దుర్మార్గపు పాలన నుండి తెలంగాణ ప్రజలను కాపాడేందుకు 25 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ సాధించుకున్న తరువాత తెలంగాణ రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే బాధ్యతను ప్రజలు కేసిఆర్ ని ముఖ్యమంత్రి గా అధికారం ఇస్తే తనకు ప్రజలు ఇచ్చిన గెలుపును తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు. ప్రజలు రేవంత్ రెడ్డి మోసపూరిత మాటలకు ఆశపడి దగాకోరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయండి అని అంటే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నారు. ఈ నెల ఏప్రిల్ 27వ తేదిన జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభా యొక్క వాల్ రైటింగ్ చేయిస్తే వాటిని మలిపేస్తున్నారు. ఈనెల ఏప్రిల్ 26న జరిగే జాబ్ మేళాను మనసభ జరిగే 27వ తేదికి మార్చి పోలీస్ అధికారులతో ప్రచారం నిర్వహిస్తుంటే, కాంగ్రెస్ నాయకులు తెల్లం మొహం వేసి చూస్తున్నారన్నారు. ఈ వేదికగా చెపుతున్న నేను ఎమ్మెల్యే గా ఉన్నపుడు చేసిన అభివృద్ధి పనులకు మిన్నంగా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చెయ్ అంతేకాని ఇలాంటి దిక్కుమాలిన పనులు ఆపివేయ్, నేను ఏ గ్రామానికి వెళ్ళిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టని వారు లేరు అని మాజీ ఎమ్మెల్యే గండ్ర అన్నారు. తులం బంగారం ఇస్తానన్న బుడ్డోడు పత్తా లేకుండా పోయిండంటున్నారు. ఓ అవ్వ రూ.4000 పెన్షన్ వస్తుందా అంటే ఆ వస్తుందయ్యా నా కేసిఆర్ పెద్ద కొడుకు ఇచ్చిన రూ. 2016 వస్తుందని, కన్న కొడుకు లాంటి కేసీఆర్ ని కాదని కపట ప్రేమ చూపిన దొంగనా కొడుకుని నమ్మి మోసపోయామని కంటతడి పెట్టుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కన్నీటిని తుడిచిన కేసీఆర్ ని కాదని యావత్తు తెలంగాణ ప్రజలు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. రైతుబంధు రాలేదు, రైతు ఋణ మాఫీ పూర్తి స్థాయిలో జరగలేదు, రూ.4016 పెన్షన్ రాలేదు, ఆడబిడ్డలకు రూ. 2500 జాడేలేదు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలు నమ్మి ఓటేసిన పాపానికి ఈ కమిషన్ల రాజ్యమేలుతుందని అన్నారు. అందుకే ఏప్రిల్ 27వ తేదీన జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కదిలిన జనాన్ని చూసి రేవంత్ రెడ్డి లాగు తడవాలే మన హామీలు మనకి రావాలి. అందుకే మిత్రులారా ఒకే వేదికగా 10 లక్షల మంది గొంతుక ఒక్కసారి పిడికిలెత్తి జై తెలంగాణ వినిపిస్తే కాంగ్రెస్ నాయకుల గుండెలదరాలి, అధికారులకు చెమటలు పట్టాలి. అందుకే కేసీఆర్ అడుగులో అడుగేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న స్పూర్తితో మరోసారి కేసీఆర్ అడుగులో అడుగేసి మన హక్కులను మనం సాధించుకుందాం. లక్షలాదిగా బయలేల్లి ఛలో వరంగల్ సభను విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు.

# తెలంగాణ దయాగ్నస్టిక్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

**- డాక్టర్ ప్రమీల రావు, డిప్యూటీ డిఎంహెచ్వో.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20,( నిజం న్యూస్)డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రమీల రావు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్స్ రికార్డ్స్ ను పరిశీలించినారు. అలాగే ఇరవై ఒక్క పి.హెచ్.సి ల నుండి శాంపిల్స్ వస్తున్నాయా అలాగే రెండు సిఎస్సి లు ఒక బస్తీ దావకాన ఒక పి హెచ్ సిఅలాగే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి ఎన్ని శాంపిల్స్ వస్తున్నాయి. అని అడిగి తెలుసుకుని సుమారుగా రోజుకు 800 నుండి 1000 వరకు టెస్టులు చేస్తున్నామని ల్యాబ్ టెక్నీషియన్స్ తెలియజేయడం జరిగింది. అలాగే రిపోర్ట్స్ అందరికీ పంపిస్తున్నారా లేదా అని అడిగారు. అలా గే రిఏజెంట్స్ అన్ని సమయానికి వస్తున్నాయా పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపినారు. డాక్టర్ జ్యోతి రెడ్డిని స్లైడ్స్ టెస్ట్ లు నిర్వహిస్తున్నారా రిపోర్ట్స్ ప్రజలకు సమయానికి అందిస్తున్నారా అందేలా చూడాలని కోరినారు. ఉద్యోగులు సమయానికి రావాలని సమయపాలన పాటించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అలాగే టీ హబ్ను రాష్ట్రంలో మొదటి వరుసలో ఉంచాలని కోరినారు. అలాగే ల్యాబ్ మేనేజర్ అనురాధను రికార్డ్స్ రిజిస్టర్స్ స్టాక్ పొజిషన్ ఎప్పటికప్పటికీ తెలియజేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే పోయిన శ్రీనివాస్, ల్యాబ్ మేనేజర్ అనురాధ, ప్రసాద్, భవాని, ల్యాబ్ టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లి అమరుల ఆశయం కోసం పోరాడుదాం

**- గుగులోత్ కిషన్ నాయక్,**
**- గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు.**




మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, ఏప్రిల్ 20,( నిజం న్యూస్) ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహం వద్ద ఇంద్రవెల్లి అమరవీరులకు నివాళులు అర్పిస్తూ కొమరం భీం విగ్రహానికి గుగులోతు కిషన్ నాయక్, గిరి రమేష్ ప్రవేదిక చైతన్య వేదిక అధ్యక్షులు. పూలమాల సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ, 1981 సంవత్సరంలో ఇంద్రవెల్లి గ్రామంలో ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూములకు, అటవీ, అటవీ ఉత్పత్తులపై హక్కులు కల్పించాలని, ఆదివాసి ప్రాంతంలోకి వలస వచ్చిన వడ్డీ వ్యాపారవేత్తల అరాచకాలు ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని గిరిజన రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 20న తలపెట్టిన భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలివస్తున్న అమాయక ఆదివాసి గొండు రైతు కూలీలపై 144 సెక్షన్ విధించి బుల్లెట్ల వర్షం కురిపించటం తో దాదాపుగా 20 మంది దాకా మరణించటమే కాక వందలాది మంది గాయాల పాలైనారు. ఈ ఘటన స్వాతంత్ర పోరాట జలియన్ వాల బాగ్ సంఘటనను గుర్తు చేస్తుందన్నారు. నేటికీ ఆదివాసి ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత ఖనిజా, వృక్ష సంపదపై కన్నేసి పెట్టుబడి దారి సామ్రాజ్యవాద వ్యవస్థలు అయినటువంటి జిందాల్, ఆదాని టాటా కంపెనీలకు ఈ సంపదను కట్టు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకొని ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసులపై ఎన్కౌంటర్లతో మరణ హెూమాన్ని సృష్టిస్తున్నారని దుయ్యపడ్డారు. ఆదివాసి ప్రాంతంలోని ఐదవ, ఆరో షెడ్యూల్స్, 1/ 70 చట్టం, అటవీ హక్కుల చట్టం, పెస చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఇప్పటికైనా ఆదివాసి, గిరిజనులు, దళితులపై జరుగుతున్న అరాచకాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమింప చేసుకోవాలని లేని పక్షంలో ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ హరి నాయక్, ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర నాయకులు వట్టం భాగ్యమ్మ, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య, ప్రధాన కార్యదర్శి చైతన్య, పిడి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మధు, కేవీపీఎస్ జిల్లా నాయకులు కుర్ర మహేష్, న్యాయవాది వాసం ఆనంద్ కుమార్, ఏటీఎఫ్ రాష్ట్ర నాయకులు మూతి బద్రి తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లాగా చంద్రబాబు బర్డే

బాపట్ల (నిజం చెపుతాం) బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బర్త్ డే వేడుకలను అంగరంగ వైభవంగా పార్టీ కార్యాలయంలో కార్యకర్తల మధ్య ఆర్భాటంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ సమక్షంలో వేడుకలాగా జరిగాయి. పార్టీ కార్యాలయంలో బర్డే కేక్ కటింగ్ అనంతరం బాపట్ల గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేషెంట్లకు, బాలింతలకు హాస్పిటల్స్ సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు బర్డే సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది అనంతరం కొంతమంది వారి సమస్యలు విని అక్కడే పరిష్కరించి హాస్పటల్ నందు పేషెంట్లకు పంపిణీ చేసే ఆహార పదార్థాలు పరిశీలన, హాస్పిటల్ పరిశీలించటం హాస్పటల్ అభివృద్ధి గురించి హాస్పటల్ చైర్మన్గా తాను చేయబోయే పనుల గురించి సంబంధిత కమిటీ సభ్యులతో మాట్లాడటం జరిగింది ఈ



కార్యక్రమంలో నరేంద్ర వర్మ రాజుతోపాటు పలువురు కూటమి సభ్యులు, అధికారులు, ప్రజలు పాల్గొనడం జరిగింది

# ఏప్రిల్ 24 న జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**- ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి.**



తొర్రూరు ఏప్రిల్ 20(నిజం చెప్పుతాం)కేంద్రంలోని బీజేపీ మోడీ సర్కార్ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 24న జిల్లా కేంద్రంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు హెూమ బిక్షపతిలి అన్నారు. ఏఐటిసి, సిఐటియు, టి యు సి ఐ తొర్రూర్ డివిజన్ జాయింట్ సమావేశం తొర్రూర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో బిక్షపతి మాట్లాడుతూ మహబూబాబాద్ లోని మాచర్ల జగన్నాథం భవన్లో కార్మిక సంఘాల ఐక్య జిల్లా సదస్సు జరగనుందని అన్నారు. ఈ సదస్సుకు జిల్లావ్యాప్తంగా వివిధ మండలాల నుండి అన్ని వర్గాల కార్మికులు హాజరుకానున్నారని ఆయా సంఘాల రాష్ట్ర బాధ్యులు ముఖ్య వక్తలుగా వస్తారని ఆయన తెలిపారు. మోడీ సర్కార్ కార్మిక చట్టాలను సవరించి కార్పొరేట్ కంపెనీల కనుక్కునంగా తమ విధానాల రూపొందిస్తుందని. నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని అన్నారు. మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సన్నాక సదస్సు కు కార్మిక వర్గం అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి కోరారు. సిఐటియు మండల కార్యదర్శి జమ్మల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం లక్ష్మణ్, టి యు సి ఐ తోరూర్ ఏరియా కమిటీ అధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య, వెంకన్న, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పీఎంఆర్సి డిగ్రీ కాలేజీలో కిడ్నీ సమస్యలపై అవగాహన



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం డిగ్రీ ఉమెన్స్ పీఎంఆర్సి కాలేజీలో కిడ్నీ కి సంబంధించిన వ్యాధులు ఇలా వస్తాయి వాటిని మనం ఎలా చూసుకోవాలి ఎలాంటి ఆహారం తీసుకోవాలి ఏలాంటి నీరు తీసుకోవాలి అనే దానిపై విద్యార్థులకు అవగాహన ఏర్పాటు చేశారు.కిడ్నీ వ్యాధులు రాకుండా పండ్లు, నీరు ఎక్కువగా టీజనుకోవాలని, ప్రతి ఫోజు ఎక్ససైజ్ బిపి షుగర్ కంట్రోల్ వ్యవస్థలో ఉంచుకుంటూ ప్రతి ఒక్కరు ఆహారం మంచినీరు, శుభ్రమైనదిగా ఉండాలి అలాగే ఆహారం, నీరుతో పాటు ప్రతిరోజు కాఫ్ కవర్ వాకింగ్ చేయాలని అన్నారు. ప్రతి సంవత్సరం మనం కిడ్నీకి సంబంధించిన టెస్టులు చేసుకోవాలని అన్నారు. మనిషికి గుండె ఎంత అవసరమో కిడ్నీలు కూడా అంతే అవసరమని వారు అన్నారు.

# గణిత శాస్త్ర అష్టావధానికి ఘనంగా పౌరసన్మానం

**- గణిత విపంచి బిరుదు ప్రధానం అభినందనీయం**
**- పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్.**




తొర్రూరు ఏప్రిల్ 20(నిజం చెప్పుతాం)గణిత శాస్త్రంలో ఎన్నో పరిశోధనలు చేసి సులువుగా బోధించడానికి ఎనలేని కృషిచేసిన నరసింహమూర్తి సేవలు చిరస్మరణీయమని పిఎసిఎస్ చైర్మన్ కాకినాడ హరి ప్రసాద్ రావు అన్నారు. శనివారం రాత్రి తోరూర్ డివిజన్ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తొర్రూరు లో మండలం అమ్మాపురం గ్రామ వాస్తవ్యులు అడ్లూరి నరసింహమూర్తి గణిత శాస్త్రంలో జలది గణిత విజ్ఞాన వేదిక లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిదురాల నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ తొర్రూరు ప్రాంతం నుండి గణిత శాస్త్ర అష్టావధానీగా ఉండటం గర్వకారణమనీ అన్నారు,వారి కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు, డాక్టర్ ఎల్ వెంకటేష్ రెడ్డి, డాక్టర్ రామ నరసయ్య,రామేశ్వర రాజు, తమ్మెర విశ్వేశ్వరరావు, తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, షాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు ముడుపు రవీందర్ రెడ్డి, మహమ్మద్ జలీల్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలపై భౌతిక దాడులను మారణ హెూమాలను సృష్టిస్తున్నాయి...






**- అడవులను అటవీ ఖనిజ సంపదలను బడా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కగారు పేరుతో హెూమాలను సృష్టిస్తున్నా యి.**
**- జస్టిస్ చంద్రకుమార్, హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20,( నిజ%శీ% న్యూస్)అడవులను, అటవీ ఖనిజ సంపదలను బడా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికిఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మధ్య భారతంలో ఆదివాసీలపై భౌతిక దాడులను మరణ హెూమాలను సృష్టిస్తున్నాయిహైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చ%శీ%ద్ర కుమార్, అఖిలభారత రైతు కూలీ సంఘం,జాతీయఅధ్యక్షురాలు టాన్య,ఆలి%వా%డియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ రాష్ట్ర నాయకులు ప్రసాద్.సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ,సిపిఐ ఎంఎల్, అనుబంధం విప్లవ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అఖిలభారత రైతుకూలీ సంఘంఆలి%శీ%డియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ రాష్ట్ర నాయకులు సనప పోమ్మయ్య, బొర్ర ఆనంద్ అధ్యక్షతన మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకుముఖ్య వక్తలుగా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్,అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్షురాలు టాన్య,ఆలి%వా%డియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ ,రాష్ట్ర నాయకులు ప్రసాద్ ముఖ్య వక్తలుగా పాల్గొని ప్రసంగిస్తూకేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుపుతున్నహత్యాకాండ,భౌతిక దాడులు ఆపాలని ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండ ను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కగార్ పేరుతో జరుపుతున్న హత్యాకాండ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించి,దాడులకు హత్యలకు తెగబడుతున్న దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.దేశంలో ముఖ్యంగా మధ్యభారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం దాడులు హత్యాకాండలను జరుపుతూ, నిత్యం నరమేధం సృష్టిస్తూ, రక్తాన్ని ఏరులై పారుస్తున్నదని. అడవుల్లో ఉన్నటువంటి సహజ అటవీ, ఖనిజ సంపదను బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్లు ఆదాని అంబానీలకు దోచిపెట్టడం కోసం ఆదివాసులను హతమారుస్తున్నారని పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుపై ధ్వజమెత్తారు. నాడుబ్రిటిష్ సామ్రాజ్య వాదులు అటవీ సహజ సంపదను బంగారం వజ్రాలు వగైరా సంపదను కొల్లగొట్టుకొని పోతే,ఈనాటి బీజేపీ ప్రభుత్వం వారి అభిమానులైన అంబానీ,ఆదాని అయిన బడా కార్పొరేట్లకు ఈ సంపదను దోచిపెడుతున్నది. ఎదురుతిరిగిన అమాయక ఆదివాసి గిరిజనులను నిత్యం ఎన్కౌంటర్ల పేరుతో చంపి వేస్తూ, వారిని నక్సలైట్లుగా ముద్ర వేస్తూ, ప్రశ్నించిన వారిని కూడా జైల్లో నింపుతూ బేస్ క్యాంపులలో కూడా బందీలుగా నిర్బంధిస్తూ, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి జాతిహననానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయన్నారు. క్రూరమైన హత్యాకాండ కు తెగబడుతున్నాయి. ఆదివాసీలు జెల్, జంగల్, జమీన్కోసంఉద్యమిస్తున్నారనివారు ఈ దేశ సంపదను అటవీ సహజ వనరులను కాపాడుతు%శీ%టే పరిశ్రమలు పర్యాటక కేంద్రాల పేరుతో అడవులను కార్పొరేట్ శక్తులు కొల్లగొడుతున్నాయి. ఈ పాలకులు. కార్పొరేట్లతో మల్టీనేషన్ కంపెనీలతో కుమ్మక్కై ఆదానీ,అంబానీలతో చేతులు కలిపి దేశ మూలవాసులైన ఆదివాసీ,గిరిజనులను నిత్యం చంపుతున్నది. ఈ సదస్సులోకా,,కెమిడి ఉప్పలయ్య తెలంగాణ రైతు కూలీసంఘంరాష్ట్రకార్యదర్శి,కా,,ఎం.ప్రతాప్ రెడ్డి ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు,కా,,ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కా,,అరెళ్ళి క్రిష్ణ ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు,కా,,బానాత్ ఊక్ల ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొని ప్రసంగించారుఈ కార్యక్రమంలోఎస్.కె మదర్, సాయిలు కోటమ్మ బండపల్లి వెంకటేశ్వర్లు కే భాస్కర్ రెడ్డి జీవన్ రామచందర్ ఉపేందర్ బానోత్ రా%శీ%సింగ్ కందగట్ల సురేందర్ ఉమమోడె%శీ% మల్లేష్ భూమా అశోక్ వీర రామచందర్ భైరబోయిన ఐలయ్య నున్న కృష్ణ మోడె%శీ% శ్రీలత బర్ల గౌడయ్య బి దేవేందర్అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కార్యక్రమాలతో అమరవీరుల గానాలని పాడి సభని ఆకట్టుకున్నాయి.

## ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయం లో ఘనంగా ముకమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 20 :-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని, కాకినాడలోగల రాజ్యసభ సభ్యులు శ్రీ సానా సతీష్ బాబు క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, ఎంపీ సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు దేవాలయాల్లో, చర్చుల్లో, మసీదుల్లో ప్రత్యేక పూజలు మరియు ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. అలాగే పేదలకూ, అనాథ ఆశ్రమాలకూ పండ్ల పంపిణీ చేయడం జరిగింది. క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎం ఎల్ సి పేరాబత్తుల రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని, అభిమానులు మరియు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల్లో భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, మాజీ జడ్పీ ప్రతిపక్ష నాయకుడు తోట నవీన్, మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని), సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వర రావు, మాజీ జడ్పీటీసీ కాకర్ల చలపతి, న్యూటన్ ఆనంద్, వెన్నపు చక్రదర్ రావు, సీతయ్యదొర, బోళ్ల కృష్ణమోహన్,



బీజేపీ నాయకులు కర్రీ సత్యనారాయణ రాజు, సంగాని బంగార్రాజు, కాలకూరి నాగేశ్వరరావు, కలుపు దుర్గ ప్రసాద్, ముత్యం, శేఖర్, గోపి, టీవీఎస్ చౌదరి, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ మేక లక్ష్మణ మూర్తి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఈస్టర్ పర్వదినాన ప్రభు సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే

. బాపట్ల (నిజం చెపుతాం)ఈస్టర్ పర్వదిన సందర్భంగా బాపట్ల పట్టణం విద్యానగర్ లోని సాల్వేషన్ ఆర్మీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికీ ముందుగా ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ ప్రభు మార్గంలో అందరూ నడవాలని శాంతి ,సహనం, క్రమశిక్షణ ఆయన వద్ద నుండి మనం నేర్చుకోవాలని, ఆ ప్రభు సన్నిధిలో ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలియజేశారు



## అలుపెరుగని శ్రామికుడు "సీఎం చంద్రబాబు...





**- ప్రజలకు సేవ చేసేందుకే అధికారమని నమ్మిన నేత "చంద్రబాబు"**
**- చంద్రబాబు ఋణం తీర్చుకునేందుకు సేవా కార్యక్రమాలు**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 20:-అధికారం ప్రజలకు సేవ చేసేందుకేననని నమ్మిన నేత ముఖ్యమంత్రి చంద్రబాబు అని, ఆయన ఋణం తీర్చుకునేందుకే దేశమంతట కార్యకర్తలు,అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా వలసపాకల గ్రామంలోని తమ స్వగృహం వద్ద కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు నియోజకవర్గం నలుమూలల నుండి విచ్చేసిన కార్యకర్తల మధ్య కేకు కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వాకలపూడి లోని రెడ్ క్రాస్ హెూమ్ ఫర్ సీనియర్ సిటిజన్ భవనంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్, జ్యూస్ అందించారు. తదుపరి తిమ్మాపురం లోని గ్రీన్ ఫీల్డ్ లోని అంధ విద్యార్థులు మధ్య కేకు కటింగ్ నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంధ విద్యార్థులకు పండ్లు, బ్రెడ్, జ్యూస్ అందించి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ...చంద్రబాబు ఒక వ్యక్తి కాదు.. ఒక వ్యవస్థ అని.. ఆయన విజయాలకు పొంగిపోలేదని.. అపజయాలకు కుంగిపోలేదని.. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో నడిపిస్తున్న నేత చంద్రబాబు అని, ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని, కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుతున్న నేత చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు పెట్టిన విజన్ 2020 ఇవాళ వాస్తవరూపంలోకి వచ్చిందని.. చంద్రబాబు విజన్ 2047 కూడా అలానే వాస్తవరూపంలోకి వస్తుందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కార్యకర్తలు, నాయకులు, చంద్రబాబు అడుగుజాడల్లో నడవాలన్నారు. గతంలో బుడమేరు వరద , కోనసీమ తుఫాన్, వైజాగ్ లో హుడ్ హుడ్ తుఫాన్ తదితర భయంకర విపత్తులు వచ్చినప్పుడు చంద్రబాబు చూపించిన తెగువ అద్వితీయమని కొనియాడారు. దేశ ప్రధాని మోదీ సైతం కీర్తించిన మేధావి ముఖ్యమంత్రి చంద్రబాబు అని ,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం రాత్రి పగలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి సంపూర్ణ ఆయుష్షును, ఆనందాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. 'ప్రజలే చంద్రబాబు బలం... ప్రజల కోసమే ఆయన జీవితం.. నవనిర్మాణ దీక్ష దక్షుడు... అమరావతి రూపశిల్పి చంద్రబాబు' అని కొనియాడారు. రాష్ట్రంలో పూర్తిగా పేదరిక నిర్మూలన చేయాలని చంద్రబాబు పెట్టుకున్న సంకల్పం నెరవేరాలని కోరుకుంటున్నానని అన్నారు. తామిచ్చిన పిలుపు మేరకు నియోజక వర్గంలో పలు గ్రామాల్లో టిడిపి శ్రేణులు చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ఆధ్వర్యంలో రమణయ్య పేట అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం, ఆశ్రమ శ్రవణ వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక ప్రజల్లో పాల్గొన్న కూటమి నాయకులు...

బాపట్ల ( నిజం చెపుతాం)బాపట్ల గ్రామ అధిష్టాన దేవత శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ,అమ్మవారి అన్నదాన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి సంతర్పణ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆయనతోపాటు బాపట్ల నియోజకవర్గ జనసేనపార్టీ సమన్వయకర్త నామన వెంకటశివనారాయణ ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలోఊస ప్రసాద్, ఊస మాధవి, అకిశెట్టి శ్రీకాంత్,నామన శ్యామ్, కాటూరి రత్నకుమార్, గండూరి మోహన్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల ( నిజం చెపుతాం)బాపట్ల అధిష్టాన దేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు అనవసరం అనగానే కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్న దానికి ఎంతో ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వచ్చిన భక్తులను కూటమి నాయకులను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది



## అభివృద్ధి ప్రదాత, సంపద సృష్టికర్త అలుపెరగని పోరాట యోధుడు జనం మెచ్చిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు...





**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 20 :-అలుపెరగని పోరాట యోధుడు, అభివృద్ధి ప్రదాత, సంపద సృష్టికర్త, సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చగల ఏకైక నాయకుడు, జనం మెచ్చిన నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు 75 వ వజ్రోత్సవ జన్మదిన వేడుకలు కాకినాడ సిటీ నియోజకవర్గం నందు శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి డివిజన్ నందు చంద్రబాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కొండబాబు చేతులు మీదుగా కేక్ కట్ చేసి శాసనమండలి మాజీ సభ్యులు చిక్కాల రామచంద్రరావుకు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ కు అందజేశారు. అనంతరం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు డాక్టర్ కొండమూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి వద్ద నందమూరి తారక రామారావు బసవతారకం బస్సు సెంటర్ నందు పేదలకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బలుసు సాంబమూర్తి స్కూల్ నందు పలు రకాల పళ్ళు పంచి, దుమ్ములపేట తారకరామ నగర్ నందు వృద్ధులకు దుప్పట్లు, చీరలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, విజన్ కలిగిన నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు ని, ప్రతి క్షణం ప్రజాక్షేమం, ప్రతి ఆలోచన అభివృద్ధి మంత్రంతో దూసుకుపోతున్న విజనరీ లీడర్ చంద్రబాబు గారిని, 75 ఏళ్ళ వయసులో ఆయన ఉత్సాహం నేటి యువతకు, నేతలకు ఆదర్శప్రాయం, అనుసరణీయనీ, అలుపెరగని పోరాటం ఆయన నైజమని, క్రమశిక్షణ, కఠోర శ్రమ ఆయన తత్వమని అభివృద్ధికి అసలైన బ్రాండ్ అంబాసిడర్ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని, సుధీర్ఘ రాజకీయ చరిత్ర, అసామాన్య పాలనానుభవం కలగలిసిన మహెూన్నత వ్యక్తిత్వం చంద్రబాబు నాయుడు సొంతమని కొనియాడారు.

## మెగా ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం,) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో...ఏప్రిల్ 20.. నిజం చెపుతాం న్యూస్...ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మీ ఆరోగ్యం- మా బాధ్యత అనే నినాదంతో "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆధ్వర్యంలో సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్, కే టి సి విద్యాసంస్థల సౌజన్యంతో రామచంద్రపురం

వి.ఎస్. ఎం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు హాజరై ఉచిత వైద్య సేవలు,మందులు అందుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లతో కలిపి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులైన అపోలో, మెడీ కవర్, మెడ్ వే సంజీవని, అగర్వాల్ కంటి ఆసుపత్రి తదితర ఆసుపత్రుల నుంచి వైద్యులు పాల్గొని ఉచితంగా వైద్య సేవలు, ఉచితంగా మందులు అందించారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులతో పాటు, ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులకు, స్త్రీల సమస్యలకు, కంటి నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఈసీజీ, బిపి, షుగర్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ...నవ్యాంధ్రప్రదేశ్ కు ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా పలు సేవా



కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. తమ ఫౌండేషన్ తో కలిసి ఉచిత మెడికల్ క్యాంపుకు సహకరించిన సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్ చైర్మన్ సుధీర్ కు , కే టి సి విద్యాసంస్థల చైర్మన్ చక్రవర్తికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య శిబిరం అనంతరం సేవా దృక్పథంతో,సామాజిక సేవలో భాగంగా ఉచిత వైద్య సిబ్బంది పాల్గొన్న డాక్టర్ల బృందాన్ని, పాల్గొన్న సిబ్బందిని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ తరపున దుస్సాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 600 మంది వైద్యసహాయం పొందడం ఆనందకరమన్నారు. పేద పేదల ఆరోగ్యం కోసం, సంక్షేమం కోసం పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యంకి, సేవ్ ద పీపుల్ చైర్మన్ సుధీర్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కేబి పాలెం చర్చి నందు ఘనంగా ఈస్టర్ వేడుకలు.

బాపట్ల (నిజం చెపుతాం) బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం కేబి పాలెం నందు ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువత ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని దైవ సంకీర్తనలు ప్రార్ధన లతో క్రీస్తును పూజించడం జరిగింది అనంతరం దాతల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం లో సంఘ కాపరి ప్రార్థనలతో ,పెద్దల సహకారంతో, గ్రామ యువత ప్రజలందరూ కలిసి ఒక కుటుంబం లాగా ఒక చోట ఏర్పడి పండుగ వాతావరణము ఆనందంగా జరుపుకున్నారు



## కేబి పాలెం చర్చి నందు ఘనంగా ఈస్టర్ వేడుకలు

బాపట్ల (నిజం చెపుతాం) బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం కేబి పాలెం నందు ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువత ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని దైవ సంకీర్తనలు ప్రార్ధన లతో క్రీస్తును పూజించడం



జరిగింది అనంతరం దాతల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం లో సంఘ కాపరి ప్రార్థనలతో ,పెద్దల సహకారంతో, గ్రామ యువత ప్రజలందరూ కలిసి ఒక కుటుంబం లాగా ఒక చోట ఏర్పడి పండుగ వాతావరణము ఆనందంగా జరుపుకున్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం





**- గత పదేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొన్న ఉపాధ్యాయులు**
**- నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పారదర్శకంగా ప్రమోషన్లు, ట్రాన్స్ఫర్లు**
**- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 20 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని ఇందులో భాగంగానే ఉపాధ్యాయుల ప్రమోషన్లను, ట్రాన్స్ఫర్లను చేపట్టిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం వనపర్తి పట్టణం కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శ్రీరంగాపురం కాంప్లెక్స్ విష్ణువర్ధన్ రెడ్డి పదవి వివరణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఉపాధ్యాయుల ప్రమోషన్లను ట్రాన్స్ఫర్లను పారదర్శకంగా చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నేడు పదవి విరమణ పొందే విష్ణువర్ధన్ రెడ్డి సైతం జిహెచ్ఎం గా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చాకే ప్రమోట్ అయ్యారని ఆయన జ్ఞాపకం చేశారు.ఈ సందర్భంగా ఆయన విష్ణువర్ధన్ రెడ్డి దంపతులను శాలువా పూలమాలలతో సత్కరించారు.ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది తప్పకుండా ఉంటుందని పదవి విరమణ తర్వాత ఉన్న శేషు జీవితాన్ని ప్రజా జీవితానికి అంకితం చేయాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ అయ్యప్ప స్వామి టెంపుల్ గోశాల గోవులకు

**- రెండు ట్రాక్టర్ల వరిగడ్డి విరాళంగా పంపించడం జరిగింది.**
**- అయ్యప్ప స్వామి గురుస్వాముల ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల ఏప్రిల్ 20/నిజం చెపుతాం న్యూస్:అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజు మన దిర్శించర్ల గ్రామ ము నుండి రెండు ట్రాక్టర్ల వరి గడ్డిని కోదాడ శ్రీ హరి హర సుతుడు అయ్యప్ప స్వామి టెంపుల్ లో గల గోశాలలో గోవులు కు పంపటం జరిగింది.అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి భ్యులుచిన్నపల్లిశ్రీనుగురుస్వామి,బుడిగబోయినరామకృష్ణ,గురుస్వామి,కొత్తూరువెంకటేశ్వర్లుగురుస్వామి,జొన్నలగడ్డ సైదులు



గురుస్వామి, బండి సతీష్ కుమార్, ప్రార్ధన బోయిన నాగయ్య పాల్గొన్నారు.

# మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**- సిపిఐ రాష్ట్ర నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి.**

నేరేడుచర్ల ఏప్రిల్ 20(నిజం చెపుతాం న్యూస్):మే 1వ తేదీన జరగనున్న మే డే పర్వదినోత్సవాన్ని నేరేడుచర్ల మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర నాయకులు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు నేరేడుచర్లలో సిపిఐ ముఖ్య నేతల సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...నేరేడుచర్ల పట్టణంలో పరిసర గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు అనేక చీలికలు అయ్యాయని, అందువల్ల చెమటోడ్చే శ్రమజీవులు ఐక్యంగా నిలిచి కార్మికుల హక్కులను కాపాడుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కేంద్ర ప్రభుత్వం విభజించిందని . ఈ సమావేశానికి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,అధ్యక్షత వహించగా




మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐఎస్ఎఫ్ నాయకులుకొమ్రాజువెంకట్, వీరబాబు,నాగేంద్రబాబు, పాల్గొన్నారు

# అన్నదాతలకు అధైర్యం వద్దు..
# తడిసిన ప్రతి గింజను కొంటాం

**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 20 (నిజం చెపుతాం)అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో ఎక్కడైనా వరి ధాన్యం తడిసిన అన్నదాతలు అధైర్య పడాల్సిన అవసరం లేదని తడిసిన ధాన్యాన్ని సైతం చివరి గింజ వరకు కొంటామని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మేఘారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పెద్దమందడి, ఖిల్లా ఘణపురం మండలాల్లోని పలు గ్రామాలలో అకాల వర్షానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో స్పందించిన ఆయన ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని చివరి గింజ వరకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని అన్నదాతలకు భరోసా కల్పించారు.



# ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు

**- కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన టిడిపి నాయకులు.**
**- మండల,పట్టణ టిడిపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో**
**- పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.**






నేరేడుచర్ల ఏప్రిల్, 20(నిజం చెపుతాం న్యూస్):తెలుగుదేశం పార్టీ అధినేతవిజనరీ లీడర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు 75 వ పుట్టినరోజు వేడుకల ను ఆదివారం నేరేడుచర్ల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు అభిమానులు ఆనందోత్సాహాలతో బాణాసంచా కాల్చి , కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి మజ్జిగ పొట్లాలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు టిడిపి జై చంద్రబాబు నినాదాలతో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ , పట్టణ పార్టీ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య , పోనుగోటి జంగారావు మాట్లాడుతూ అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపిస్తే అట్టి పార్టీ కీర్తిని దేశ విదేశాల్లో ప్రజలు కొనియాడే విధంగా చేయడమే గాక బారతదేశంలో ప్రధాన భూమిక పార్టీ పోషించే విధంగా చేసి , వృద్దాప్యాన్ని మరిపించి యవ్వన వయస్కుడు గా గుర్తుకు చేస్తున్న నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకను జరుపు కోవటం ఆనందంగా సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు. భగవంతుడు వారికి , వారి కుటుంబ సభ్యులకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాధించాలనీ వేడుకుంటూ వారి కుటుంబ విదేశీ పర్యటనలు దిగ్విజయం కావాలనీ ఆకాంక్షించారు.ఈకార్యక్రమానికి సుంకర క్రాంతి కుమార్ , నాగండ్ల శ్రీధర్,ఇనుపాల పిచ్చి రెడ్డి,గొట్టె వెంకన్న,చందమళ్ళ వెంకన్న,నిమ్మగడ్డ సుబ్బారావు, కర్నె నాగిరెడ్డి,ఎనగంటి పుల్లయ్య,కోవి సుబ్బారావు, వెంకటేశ్వరావు, పొన్నెగంటి నర్సిహ్మారావు, సామ సైదులు, యడవెల్లి వెంకటకృష్ణ,దశరథ,పగిడి జానకి రామ్, కాలం నరేందర్ నాయుడు, టిడిపి పార్టీ అభిమానులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

తంగల్లపల్లి ఎప్రిల్ 20, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరాం నరేష్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన డి.సరోజన శంకరయ్యకి ఇరవై ఎనిమిది వేలు (28000) రూపాయల (సిఎంఆర్ఎఫ్) చెక్కును, లబ్ధిరాలికి స్థానిక నాయకులతో కలిసి అందచేశారు. ఈ సంధర్భంగా నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్య మంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ఎంతగానో అండగా ఉంటుందని పేర్కొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు). తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు, (రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు) ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ (టోనీ)లకు కృతజ్ఞతలు తెలిపిన సరోజన-శంకరయ్య కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



నాయకులు కొంపెల్లి శ్యామ్, జంగంపల్లి భాగ్యలక్ష్మి, ఆడిగొప్పుల యమున, మందాటి శారద, సంపతి శ్యామల, పోతు అనిత, దీకొండా జ్యోతి, బైరీ మౌనిక తధితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పట్టపగలు వెలుగుతున్న... వీధిలైట్లు

**- పట్టించుకోని గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్యదర్శులు.**

తుంగతుర్తి ఏప్రిల్ 20 నిజం చెపుతాంసూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రముతో పాటు ,మండల పరిధిలోని అన్నారం, కొత్తగూడెం, తదితర గ్రామాల్లో గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యముతో రాత్రి వేళలో వెలగవలసిన దీపాలు, పట్టపగలు కూడా వీధిలైట్లు వెలుగుతున్నడం గమనార్హం. ప్రస్తుతం గ్రామాల వీధిలైటు వేయడానికి ప్రత్యేక సిబ్బంది ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వహించడంతోనే ఈ విధంగా పట్టపగలు వెలిగి ,కరెంటు వృధాగా ఖర్చు అవుతుందని ప్రజలు మేధావులు ఆరోపిస్తున్నారు .తక్షణమే మండల అభివృద్ధి అధికారులు పర్యవేక్షణ చేసి నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# కోదాడ మార్కెట్ యార్డ్ ( సంత) నందు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం


కోదాడ, ఏప్రిల్ 20( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో గల కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ (సంత) నందు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నూతనంగా కోదాడ సహకార సంఘం చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బుడిగం నరేష్ మరియు డైరెక్టర్ల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ సంతగా పేరుపొందిన మన కోదాడ పట్టణంలో నూతనంగా ప్రారంభోత్సవం చేసుకున్న ఈ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఈ పట్టణం మరియు పట్టణ పరిసర ప్రాంతంలో ఉన్న రైతులు, నియోజకవర్గ స్థాయిలో ఉన్న ప్రతి ఒక్క రైతు, వారు పండించే ప్రతి గింజను ఈ ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలతో వారిని గౌరవిస్తూ, తాలు,తేమ అనే సాకులతో రైతులను ఇబ్బందులు గురి చేయకుండా చూసే బాధ్యత మనపై ఉన్నదని, ఇప్పటికే ఈ ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంచి స్పందన వస్తుందని రైతులు పండించే క్వింటా ధాన్యానికి ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయలు బోనస్ కూడా వారికి సకాలంలో చేరే విధంగా ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహించేవారు తమవంతు కర్తవ్యం గా బాధ్యతలు తీసుకొని రైతులు ప్రతినిత్యం ఆనందంతో ఉంచాలని రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని ఈ సూక్తిని ఆధారంగా చేసుకుని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని పోవలసిందిగా మరియు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రానికి మన కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ సహాయ సహకారాలు మనకు అందిస్తారని, మనం కూడా వారికి సహకరించాలని, మరియు మన రెండు నియోజకవర్గాల అభివృద్ధి ప్రదాతలు ఉత్తమ్ దంపతుల సహాయ సహకారాలతో మన రాష్ట్రం ప్రభుత్వం చేస్తున్న ప్రతి అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని విస్తృత ప్రచారం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, వైస్ చైర్మన్ బషీర్, ఆర్డీవో సూర్యనారాయణ, ఏవో నగేష్, మార్కెట్ కమిటీ సెక్రటరీ బీవీ రాహుల్, కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, డైరెక్టర్స్ కమత వెంకటయ్య, పార్వతి వెంకటేశ్వర్లు, బాబురావు, గోపుర, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆర్ కృష్ణయ్య బీసీ సంఘం డివిజన్ అధ్యక్షులు నియోజకవర్గ నాయకులు కాసాని శివ, ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాజకీయ ప్రముఖులు, కార్యకర్తలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవసభను జయప్రదం చేయండి

**- దిర్శించర్ల గ్రామంలో సన్నాహ క సమావేశం.**
**- బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నబోయిన సైదులు ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల ఏప్రిల్, 20(నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సారథ్యంలో జరగబోవు బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవసభలి సన్నాహక సమావేశం,ఆదివారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో జరిగినది .. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చెన్నబోయిన సైదులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుమాట్లాడుతూ ఇంటికొకరు కదలి వచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు. అనంతరం పోస్టర్ ను రిలీజ్ చేసినారు... ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మిడతపల్లి శ్రీను, మాజీ అధ్యక్షులు పత్తేపురం వెంకటేశ్వర్లు, నన్నేపంగ సైదులు, కార్మిక అధ్యక్షులు కనకరాజుల రాంబాబు,సోషల్ మీడియా కత్తి అనిల్, గ్రామ మత్స్యశాఖ చైర్మన్ పంగ నాగరాజు, మాజీ ఎంపీటీసీ జానయ్య, మాజీ వార్డ్ మెంబర్ అంజమ్మ, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# క్యాథలిక్ విశ్వాసులు క్రీస్తు చూపిన సన్మార్గంలో పయనించాలి

**- విచారణ గురువు ఫాదర్ మరయ్య**

హుజూర్‌నగర్ఏప్రిల్ 20 నిజం చెపుతాం న్యూస్క్రీస్తు తన జీవితం,మరణం మరియు పునరుత్థానం ద్వారా ప్రేమ,నిస్వార్థత, త్యాగం,క్షమా గుణాలను ప్రపంచానికి అందించిన దార్శి నికుడని విచారణ గురువు ఫాదర్ మరయ్య తెలిపారు.ఆదివారం ఈస్టర్,క్రీస్తు పునరుత్థాన పర్వదినాన్ని హుజూర్ నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చ్ లో ప్రత్యేక దివ్య పూజా బలి సమర్పనతో

వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ మరయ్య ఈస్టర్ సందేశాన్ని వివరిస్తూక్రీస్తు తన ప్రాణాలను అర్పించడం ద్వారా,సమస్త మానవాళి తమ పాపాల నుండి,వారి కర్మల నుండి విముక్తి పొందేలా అత్యున్నత త్యాగం చేశారని అన్నారు.సిలువపై మరణం పొంది,తిరిగి పునరుత్థానం ద్వారా మరణంపై విజయాన్ని సాధించి,ఈ లోకానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారని అన్నారు.మనందరికీ ప్రసాదించబడిన కృపకు కృతజ్ఞత



చూపాలన్నారు.క్రీస్తు బోధనలను మన జీవితాల్లో ఆచరణలో పెట్టి,ఆయన చూపిన సన్మార్గంలో నడవాలని తెలిపారు.ఈ ఆరాధనలో సిస్టర్స్ సుపీరియర్ గాలి సుందరి,పుష్ప,బాల సుందరి,అధిక సంఖ్యలో క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

# సి ఎస్ ఐ చర్చిలో ఏసుక్రీస్తు పునరుద్ధరణ పండుగ

హుజూర్ నగర్ ఏప్రిల్ 20 నిజం చెపుతాం న్యూస్ తిలక్నగర్ సీఎస్ఐ సంఘం తరపున క్రిస్టియన్ సోదరులందరికీ ఏసుక్రీస్తు మరణించి మరణాన్ని గెలిచి తిరిగి సజీవుడుగా లేచిన సందర్భంగా ప్రతి ఒక్కరికి పునరుద్దాన పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ హుజూర్నగర్ తిలక్నగర్ సిఎస్ఐ పెద్ద చర్చిలో ఏసుక్రీస్తు సిలువలో మరణించి మూడవరోజు పునరుద్దానుడై మరల జీవించిన సందర్భంగా స్థానిక పాస్టర్ ఫ్రాంక్లిన్ ఆధ్వర్యంలో చర్చి మొత్తం మల్లెపూల తోరణాలతో అలంకరించి తెల్లవారుజామున మూడు గంటల నుండి దేవుని పాటలతో వాక్యముతో ఏసుక్రీస్తుని స్మరిస్తూ మరణాన్ని జయించినందుకు సంతోషంతో ప్రతి ఒక్కరూ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారుఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు ఫాస్ట్ రేట్



కమిటీ స్త్రీల మైత్రి కమిటీ యూత్ కమిటీ సండే స్కూల్ చిల్డ్రన్స్ పాల్గొన్నారు

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు

హుజూర్ నగర్ ఏప్రిల్ 20 నిజం చెపుతాం న్యూస్ వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ లెజెండ్ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో ఉచితముగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించబడింది కార్యక్రమంలో వజ్ర లింగమ్మ జ్ఞాపకార్థం భర్త సూరయ్య మజ్జిగ 500 మందికి పంపిణీ జరిగినది కంటి పరీక్షలు ఉచితముగా 200 మందికి జరిగినది సూర్యాపేట నుండి కంటి వైద్యుల బృందం డాక్టర్ చారిడాక్టర్ స్వాతి సాయి రక్ష హాస్పిటల్ నందు నిర్వహించబడినది డాక్టర్ జాన్ మొహమ్మద్ మేనేజ్మెంట్ కృష్ణ కిషోర్ మరియు సాయి రక్ష హాస్పిటల్ సిబ్బంది వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షులు పోలిశెట్టి ఝాన్సీ రాణి ప్రధాన తిప్పిరిశెట్టి ప్రవళిక హరీష్ కోశాధికారి కొండ లీల పోలిశెట్టి వెంకటేశ్వర్లు బూరుగు శ్రీనివాసరావు సతీష్ చిరంజీవి నాని వజ్రపు సూరయ్య



రఘు నరసింహారావు వీరవల్లి కిరణ్ స్వామి గోపి తదితరులు పాల్గొన్నారు

# కుమార్తె జ్ఞాపకార్థం ఏరియా ఆసుపత్రిలో అన్నదానం

హుజూర్ నగర్ ఏప్రిల్ 20నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణానికి చెందిన తుమ్మకొమ్మ ఫ్రాన్సిస్ లలితమ్మ పెద్ద కుమార్తె స్వప్న,ఆమె భర్త తమ్మడి రాహుల్ ఎస్ ఓ తమ్మడి శ్రీరామ్ అన్నపూర్ణ దంపతులు) పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు,వారి పక్కన ఉండే సహాయకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు..గత పది సంవత్సరాలుగా సౌదీ అరేబియాలో వుంటున్నారు.ఫిబ్రవరి 12న స్వప్న రాహుల్ గార్ల చిన్న కుమార్తె వర్ష అనుప్రియ (4) అక్కడ జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మరణించింది.కాగా వర్ష జ్ఞాపకార్థంగా క్రీస్తు పునరుథ్థాన పండుగ ఈస్టర్ సందర్భంగా హుజూర్‌నగర్ ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.పాప గుర్తుగా ఈ అన్నదానం మూడవసారి



చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు,అమ్మ మ్మలు తుమ్మకొమ్మ లలితమ్మదాసరి కవిత, తుమ్మకొమ్మ రోజమ్మ స్వర్ణ శేఖరప్రసన్నలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

హుజూర్ నగర్ ఏప్రిల్ 20 నిజం చెపుతాం న్యూస్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణం అచంత వైబంగా పుట్టినరోజు వేడుకలు జరిగినవి రాష్ట్ర పార్టీ నాయకులు ముత్తినేని సిదేశ్వరావ్ రాష్ట పార్టీ నాయకులు చాగండి వెంకటేశ్వరరావు గారు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధులు షేక్ అలీ గార్లపాటి శ్రీనివాస్ మరియు రాష్ట్ర వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు అందరు పాల్గొన్నారు విజయంవంతం చేసినారు ఈ సంద్బంగా అన్నసంతర్పణ కరిక్రమం జరిగింది అందులో ప్రజలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## నారా చంద్రబాబు నాయుడు యొక్క 75వ జన్మ దిన వేడుకలు

జనగాం జిల్లా ఏప్రిల్ 20(నిజాం చెపుతా%శీ%): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క 75 వ జన్మ దిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు జేరుపోతుల కుమార్ అధ్యక్షతన, ముఖ్యఅతిథిగా పట్టణ మాజీ అధ్యక్షులుకొత్తపల్లి సమ్మ య్య విచ్చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల సందర్భంగా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటం (ఫ్లెక్సీ ) ముందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ ,నారా చంద్రబాబునాయుడు 1978 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా అసెంబ్లీకి ఎన్నిక అయినారు నాలుగు పర్యాలు ముఖ్యమంత్రిగా మూడు పర్యాయాలు ప్రతిపక్ష నాయకుడిగా చేసిన ఘనత.పచ్చదనం పరిశుభ్రత శ్రమదానం ఐటీ టెక్నాలజీ సైబరాబాద్ హైటెక్ సిటీ డెవలప్మెంట్ ఎంపవర్మెంట్ శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించిన మహా గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు ని తెలుగు ప్రజల పక్షాన జనగామ నియోజకవర్గం పక్షాన శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ



కార్యక్రమంలో తాళ్లపల్లి ఎల్లేష్ ఆకుల దుర్గాప్రసాద్ రోండ్ల ఎల్లారెడ్డి సౌమిత్రి శ్రీనివాస్ సౌమిత్రి రంగన్న తాటికాయల కొమురయ్య పాలమాకుల కుమార్ పాలమకుల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాథలిక్ విశ్వాసులు క్రీస్తు చూపిన సన్మార్గంలో పయనించాలి...





**- విచారణ గురువు ఫాదర్ మరయ్య**

హుజూర్‌నగర్క్రీస్తు తన జీవితం,మరణం మరియు పునరుత్థానం ద్వారా ప్రేమ,నిస్వార్థత, త్యాగం,క్షమా గుణాలను ప్రపంచానికి అందించిన దార్శి నికుడని విచారణ గురువు ఫాదర్ మరయ్య తెలిపారు.ఆదివారం ఈస్టర్,క్రీస్తు పునరుత్థాన పర్వదినాన్ని హుజూర్ నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చ్ లో ప్రత్యేక దివ్య పూజా బలి సమర్పనతోవైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ మరయ్య ఈస్టర్ సందేశాన్ని వివరిస్తూక్రీస్తు తన ప్రాణాలను అర్పించడం ద్వారా,సమస్త మానవాళి తమ పాపాల నుండి,వారి కర్మల నుండి విముక్తి పొందేలా అత్యున్నత త్యాగం చేశారని అన్నారు.సిలువపై మరణం పొంది,తిరిగి పునరుత్థానం ద్వారా మరణంపై విజయాన్ని సాధించి,ఈ లోకానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారని అన్నారు.మనందరికీ ప్రసాదించబడిన కృపకు కృతజ్ఞత చూపాలన్నారు.క్రీస్తు బోధనలను మన జీవితాల్లో ఆచరణలో పెట్టి,ఆయన చూపిన సన్మార్గంలో నడవాలని తెలిపారు.ఈ ఆరాధనలో సిస్టర్స్ సుపీరియర్ గాలి సుందరి,పుష్ప,బాల సుందరి,అధిక సంఖ్యలో క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 20(నిజం చెపుతాం) నిజాంపేట్ మండల పరిధిలోని జాంబికుంట గ్రామం లో ఆదివారం రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రైతులు పండించిన పంటను మద్దతు ధరను ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణీ పోర్టల్ వలన రైతులు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని ధరణి పోర్టల్ మొత్తం తప్పుడు తడకలు ఉన్నాయని దాన్ని సరిచేయడనికే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భూ భారతి ని తీసుకొనివచ్చామని భూ భారతి ద్వారా కొన్ని ఏళ్ల భూమి సమస్యలను కూడా పరిష్కారం అయ్యేందుకు సులువుగా ఉంది అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా



మాట్లాడరు

ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు వ్యవసాయ అధికారులు, నిజాంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు, జాంబీకుంట గ్రామ పెద్దలు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ దుర్గా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 20(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని నమ్లిమెట్ గ్రామం లో శ్రీ దుర్గ్గా భవాని అమ్మవారి ఆలయంలో ఆదివారం రోజు అమ్మవారి యొక్క విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకొని తీర్థప్రసదాలు స్వీకరించారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే దంపతులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు నమ్లిమెట్ గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు



# అఖండ హరినామ సప్తహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 20(నిజం చెపుతాం) నాగల్ గిద్ద మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ సద్గురు భీం దాస్ మహారాజ్ వారి జన్మ శతాబ్ది 100వ జయంతి నిమిత్తం అఖండ హరినామ సప్త మహోత్సవ కార్యక్రమానికి ఆదివారము రోజు హాజరైన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ సర్పంచ్లు వట్టల్ రావు పటేల్, అశోక్ పటేల్, అంజిరెడ్డి,దిగంబర్, సునీల్ పటేల్, శ్రీకాంత్, రమేష్, నిజానంద్ పటేల్ తదితరులు ఉన్నారు.



# హిందువులపై దాడులకు పాల్పడితే సహించేది లేదు. వి హెచ్ పి. జిల్లా అధ్యక్షుడు డాక్టర్. రాంబాబు.

**- విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పేటలో నిరసన ర్యాలీ**




నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 ( నిజం చెపుతాం)హిందువులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో చౌక్ బజార్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్పి. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు చట్టాన్ని తొలగించాలని హిందువులపై దాడులకు పాల్పడుతూ హిందూ దేవాలయాల ను, వ్యాపారస్తులను హిందూ సంస్థలను ధ్వంసం చేసే కుట్ర చేస్తున్నారని ఈ దురాగతాన్ని దేశవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారతదేశం హిందూ దేశమని ఈ దేశంలో హిందువులు స్వేచ్ఛగా ప్రాణవాయువును పీల్చుకునే హక్కు ఉ ఒదన్నారు. వెంటనే పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి హింసకాండ జరగకుండా అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. హిందువుల జోలికి వస్తే ఎవరికి కూడా పుట్టగతులు ఉ ండవని హెచ్చరించారు. చౌక్ బజార్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీని చేపట్టి అనంతరం కలెక్టరేట్లో ఏవో జయసుధ కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో డా. మధన్ మోహన్ రెడ్డి, కన్న శివకుమార్, మురళి బట్టడ్, అమ్మపల్లి చెన్నారెడ్డి, కడుదాస్ ప్రవీణ్, వడ్ల శ్రావణ్, క్యాతన్ రఘు, రామకృష్ణ, రాఘవేంద్ర, అవుటి భరత్, జ్యోతి, నిర్మల, వందన, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# బోర్డర్ చెక్పోస్టుల ఏర్పాటు. డి.ఎస్.పి. నల్లపు లింగయ్య.




బోర్డర్ చెక్పోస్టుల ఏర్పాటు. డి.ఎస్.నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 ( నిజం చెపుతాం)రాబోయే రబీ సీజన్లో వరి కొనుగోళ్లలో పోరుగు రాష్ట్రం కర్ణాటక నుండి తెలంగాణ రాష్ట్రానికి వరి ధాన్యం రాకుండా నివారించేందుకు నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 06 బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామనీ డి.ఎస్.పి. నల్లపు లింగయ్య తెలిపారు. అవి జలాల్పూర్ చెక్ పోస్ట్, కాన్ కుర్తి చెక్ పోస్ట్, చేగుంట చెక్పోస్ట్, కృష్ణ బ్రిడ్జి చెక్ పోస్ట్, సమస్తాపూర్ చెక్ పోస్ట్, ఉజ్జెల్లి చెక్పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ తెలిపారు.ఈ బోర్డర్ చెక్పోస్ట్ లో పోలీస్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులు ఉండి పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం రాకుండా చూడాలని, వాహనాల వే బిల్లులను తనిఖీ చేయాలని సూచించారు. చెక్పోస్ట్ దగ్గర వచ్చి పోయే ప్రతి ఒక్క వాహనాల నంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వ్యాపారస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, చెక్పోస్టుల వద్దనే కాకుండా బోర్డర్ గ్రామాల నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఉన్న ఎస్హెచ్ఓ లు నిరంతరం చెక్ పోస్ట్ ల పై నిఘా ఉంచాలని చెక్ పోస్ట్ లో వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసు రెవెన్యూ అధికారులను నిరంతరం తనిఖీ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చూడాలని తెలిపారు.పి. నల్లపు లింగయ్య.

# ప్రజావాణి రద్దు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (నిజం చెపుతాం):- ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహిస్తున్న ప్రజావాణి రద్దయ్యింది. సోమవారం జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవం ప్రారంభోత్సవం ఉన్నందున ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 28 నుంచి తిరిగి యథావిధిగా ప్రజావాణి ఉంటుందని స్పష్టం చేశారు.

# తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకురావాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20(నిజం చెపుతాం):- నిజామాబాద్ న్యూ అంబేద్కర్ భవన్లో ఆదివారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి అశోక్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న భాష ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యా యని, తెలుగు భాష సాహిత్యానికి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. జమీలుల్లా, రమణాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి లో ఘనంగా “జర్మియ” పంతులు పదవి విరమణ సన్మాన కార్యక్రమం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 20 (నిజం చెపుతాం) ఎంఈఓ చాప్లా నాయక్, జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ పెరుమండ్ల లలితమ్మ హెడ్మాస్టర్ ఝాన్సీ మేడం పాఠశాల బృందం ఆధ్వర్యంలో ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ ఏ గణితం ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన “ఇమ్మడి సుందరం జర్మియ” పంతులు తన బోధనలతో విద్యార్థుల మన్నలను పొంది తనకంటూ ఒక పేరు ప్రతిష్టలు సంపాదించుకొని విజయవంతంగా ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఎం ఈ ఓ చాప్లా నాయక్ తలకొండపల్లి జెడ్పిహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ పెరుమాండ్ల లలితమ్మ, ఝాన్సీ మేడం పాఠశాల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి నాయకులు విద్యార్థులు అభిమానులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని వారికి సన్మాన కార్యక్రమం శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా పూలమాల శాలువలతో సత్కరించారు వారు ఉద్యోగ రీత్యా నిబద్ధతతో ఆదర్శప్రాయుడిగా తనదైన శైలిలో పాఠశాల విద్యార్థులకు చేసిన సేవలను కీర్తిస్తూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వారి జీవితం సాఫీగా సాగాలని కొనియాడారు

# 30 ఏళ్ల కోరిక నెరవేరింది: షబ్బీర్ అలీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (నిజం చెపుతాం):- భాషా పండితుల 30 సంవత్సరాల కోరిక కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని సంక్షేమ శాఖల సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల వైపు నెట్టినా ఎంతో కష్టపడి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో నేటి వరకు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన వివరించారు.

# సహపంక్తి భోజనం చేసిన షబ్బీర్ అలీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (నిజం చెపుతాం):- 17వ డివిజన్ పూలే అంబేద్కర్ నగర్ కాలనీలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదివారం దళితులతో సహపంక్తి భోజనం చేశారు. షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ.. సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దళితుని ఇంట్లో అన్నం తింటుంటే నా సొంతింట్లో తిన్నట్లు అనిపిస్తుందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీతో పేదవాడి కుటుంబం ఆనందంతో ఉందన్నారు.

# ఉప్పల్ మిని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు...





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 20 (నిజం చెపుతాం)శిల్పారామం సత్య కృష్ణ కూచిపూడి కళా నిలయం సంయుక్త నిర్వహణలో
శ్రీరామ నాట్య అర్చన అనే కార్యక్రమం మినీ శిల్పారామం ఉప్పల్లో 20 ఏప్రిల్ 20 25న నిర్వహించడం జరిగింది
కూచిపూడి సంప్రదాయ భాగవతులు తాడేపల్లి సాయికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించు కార్యక్రమంలో ప్రప్రథమంగా శ్రీరామ సంగీత విభావరి జరుగుచున్నది తదుపరి బాల రామాయణం అనే పేరుతో
చిన్నపిల్లలతో ప్రముఖ నాట్యా గురువులు కూచిపూడి సంప్రదాయ భాగవతులుప్రదర్శించబడిన
బాల రామాయణాన్ని ఈనాడు సంప్రదాయ పద్ధతిలో నిర్వహించబడును
ముందుగా పూర్వ రంగంతో ఈ కార్యక్రమం మొదలయ్యి రంగస్థలాని సిద్ధిపరచటం దేవత ఆహ్వానము శాంతి వచనాలు..
గణపతి ప్రార్ధన అంబ ప్రార్ధన తో మొదలయ్యి శ్రీరాముడి జనన వృత్తాంతం నుంచి శ్రీ రామ కళ్యాణం వరకు అనేక ఘట్టాలతో ఈ కార్యక్రమం అధ్యంత ఆకట్టుకుంటుంది దాదాపు 40 మంది కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు
శ్రీరామచంద్రునిగా.. సమన్విత
సీతగా ఆద్య కృష్ణ విశ్వామిత్రుడిగా వశిష్టుడిగా
హంసినిలక్ష్మణుడిగా హాసిని హనుమంతుడిగా కుష్వంత్
రావణాసురుడిగా జ్యోతిక
తాటకి మారీచ శుభవులుగా
శ్రీ వైష్ణవి ,సృజన రాజులుగా వంశిత
జనకుడిగా మనస్వి వారి వారి పాత్రలను సందర్భోచితంగా పోషించారు... అత్యంత ప్రేక్షకుల్ని సమ్మోహన పరిచారు
ఈ కార్యక్రమంలో నర్తకులుగా సకులుగాదాదాపు 40 మంది చిన్నారి పాల్గొన్నారు, కార్యక్రమ నిర్వాహకులు ప్రశంసా పత్రం శాలువాతో సత్కరించారు.

# కురుమ కమ్యూనిటీ హాల్ను ప్రారంభించిన షబ్బీర్ అలీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (నిజం చెపుతాం):- నిజామాబాద్ పులాంగ్ రోడ్లో కురుమ సంఘ కమ్యూనిటీ హాల్ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన సభ్యులందరినీ అభినందిస్తూ వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు, తాహేర్ బిన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు తొందరగా పరిష్కరించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (నిజం చెపుతాం):- ఆలూర్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన భూభారతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులు కలెక్టర్ను ఘనంగా సన్మానించారు. విలేకరులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లుతూ.. రిపోర్టర్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, అలాగే ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ భరత్నగర్ మాలబస్తీలో రూ.1.70 కోట్లతో అభివృద్ధి పనులు

## - పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 20 (నిజం చెపుతాం) ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. డివిజన్లోని మురికివాడల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్టుగా చెప్పారు. డివిజన్లోని భరత్నగర్ మాలబస్తీలో రూ.1.70 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను రజిత పరమేశ్వర్రెడ్డి పరిశీలించారు. సకాలంలో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మాలబస్తీలో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని రజితాపరమేశ్వర్రెడ్డి తెలిపారు. ఇవే కాకుండా మరో రూ.1.60 కోట్లతో వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నట్టుగా చెప్పారు. ఇవే కాకుండా డివిజన్లో మిగతా అన్ని కాలనీలలోనూ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నట్టుగా తెలిపారు. కార్యక్రమంలో ఈ ఈ హరిలాల్ నాయక్ , డి ఈ వినీల్,ఏఈ మౌనిక , సల్ల ప్రభాకర్ రెడ్డి , గొరిగే మహేష్ ,రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, బూత్కూరి మదన్ గౌడ్, కిషోర్, ప్రశాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,వహీద్, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

# భూ భారతి, కొత్త చట్టంపై రైతులకు అవగాహన సదస్సు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (నిజం చెపుతాం):- ఆలూర్ మండల కేంద్రంలో భూ భారత్ పై కొత్త ఆర్ఆర్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ‘భూ భారతి’ నూతన ఆర్ఆర్ చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి దోహదపడుతుందని రైతులకు నూతన చట్టంపై పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు వెల్లడించారు.

# ఇంద్రవెల్లి అమర వీరులకు నివాళులు అర్పించిన సామాజిక సేవకులు సత్య రాజ్ ఉపారపు



తలమడుగు ఏప్రిల్ 20( నిజం చెపుతాం ): భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం ఆదివాసీ బిడ్డల ఆశయాలు మరియు హక్కుల కొరకు పోరాడి నేలరాలిన ఇంద్రవెల్లి నెత్తుటి కాల్పుల గాయం మరువ లేనిదని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు అన్నారు. ఇంద్రవెల్లి అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా ఈరోజు ఇంద్రవెల్లి లోని అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జల్, జంగిల్ జమీన్ కోసం దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన ఆదివాసుల సభకు పోలీసులు నిషేధగ్నలు విధించడమే కాకుండా సభకు తరలి వచ్చిన వేలాది అమాయక గిరిజనులు పోలీసు తూటలకు నేల కోరిగారని నెత్తుటి గాయానికి నేటితో 44 ఏళ్ళు పూర్తిన కాల్పుల్లో మరణించిన బాధిత కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోలేదని..అనేక ఏళ్లుగా ఆంక్షలు విధించి పోలీసుల ఆంక్షల మధ్య నివాళులు అర్పించే వారని ఈ ప్రభుత్వం మొట్ట మొదటిసారిగా అధికారికంగా సంస్మరణ సభ నిర్వహించడం, అలాగే బాధిత కుటుంబాలకు నేడు ఆర్థిక సహాయం అందించడం శుభ పరిణామ మని అయన అన్నారు.కార్యక్రమంలో అతీష్ కుమార్ ఆరిఫ్ ఫారిక్ వెంకటేష్ ఆదివాసీ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు 75 వ శుభాకాంక్షలు తెలిపిన పద్ధతి శేఖర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 20 (నిజం చెపుతాం) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా చిలుకనగర్ లోని బిరప్పగడ్డ లోని టీడీపీ కార్యాలయంలో పబ్బతి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జాల శ్రీనివాస్,ఓబయ్య, జంగారెడ్డి,నర్సిరెడ్డి,రాజు,రాము తదితరులు పాల్గొన్నారు.

# గంగమాత ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 20(నిజం చెపుతాం)సారంగాపూర్ మండలంలోని చించోలి బి గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమాత ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో పాటు రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్ల వెంకట్ రామ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు మాణిక్ రెడ్డి,రమణ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అహ్మద్ ముక్తార్,మాజీ ఎంపీపీ మహిపాల్, ఆడెల్లి దేవస్థాన మాజీ చైర్మన్లు చందు,మాధవ్ రావు,మాజీ వైస్ ఎంపీపీ భుమేష్,యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు షేక్ శేఫిక్,మాజీ సర్పంచ్లు రమేష్,చందు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీసు వ్యవస్థలోనే మరో ముందడుగు...

**- రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా టీం శివంగి పేరుతో ముందడుగు...**
**- మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలనే ఉద్దేశమే జిల్లా ఎస్పీ ధ్యేయం....**
**- మహిళా కమాండోస్ స్పెషల్ టీం**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 20(నిజం చెపుతాం) కఠోర శిక్షణ తరువాత మహిళా పోలీసు కమాండాలతో ఏర్పాటు చేసిన 'టీం శివంగి' మంత్రి డా.దనసరి అనసూయ సీతక్ చే ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..మహిళలు అన్నింటిలో ముందుండాలి అని ఎస్పీ కృషి అమోఘం. ఈ మధ్య మామడ చిట్టడవిలో తప్పిపోయిన నలుగురి ఆడవారిని వెతికి పట్టుకోవటం లో వీరు పడ్డ కష్టం అభినందనీయం. రాష్ట్రం అన్ని జిల్లాల్లో కూడా ఇలాగే శివాంగి టీం లు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. శిక్షణను కష్టం అనుకోకుండా ఇష్టం తో చేయాలని సూచించారు.ఇప్పటివరకు మన రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా లేనటువంటి కని విని ఎరుగని రీతిలో ఒక సరికొత్త ఆలోచనకు పునాది వేసి మహిళలు ఎక్కడ కూడా తక్కువ కాకూడదు అనే సదుద్దేశంతో, పురుషులతో పాటు సమానంగా సెలెక్టెడ్ ఉమెన్స్ కి 45 రోజుల కఠోర శిక్షణను అందించడం జరిగిందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ అన్నారు శివంగి టీం ద్వారా మహిళలకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామన్నారు. దేశంలోని త్రివిధ దళాలైనటువంటి ఆర్మీలో స్పెషల్ కమాండో ఫోర్స్ అని నావిలో మార్కోస్ కమాండోస్ అని ఇలా రక రకాలుగా అత్యుత్తమ ఫలితాలు ఇస్తున్నాయని, అలాగే స్పెషల్ కమాండోస్ గా ఎన్ ఎస్ జి ల వలే ఎస్ పి జి వలె మన రాష్ట్రం లో గ్రేహౌండ్స్ సత్ఫలితాలిస్తున్నారు. మన రాష్ట్రం లో ఇప్పటి వరకు ఎక్కడా కూడా మహిళా కమాండోస్ అనేవారు లేరు, కానీ గౌరవ నిర్మల్ జిల్లా ఎస్పీ విన్నూత్న ఆలోచనలతో ముందుకు వచ్చి జిల్లాలో మహిళ కమాండోస్ ను తయారు చేయడం జరిగిందన్నారు.. వారికి టీం శివంగీ గా నామకరణం చేసి కఠోర శిక్షణను ఇచ్చి, వాళ్ళని తెలంగాణ పోలీసులో అత్యాధునిక ఆయుధాలను వినూత్న రీతిలో వాడే విధంగా తీర్చిదిద్ది కఠోర శ్రమతో వారిని శివంగి టీమ్ గా జిల్లాకు పరిచయం చేయడం జరిహిందీ అన్నారు.. వారు కనబరిచిన ప్రతిభ తో మంచి సత్ఫలితాలను ఇవ్వాలనే ఉద్దేశం తో ఈ టీం ను తయారు చేయడం జరిగిందని, పురుష పోలీసు కానిస్టేబుల్ కు ధీటుగా వీరిని తయారు చేయడం జరిగిందని తెలిపారు.. ఈ శిక్షణలో భాగంగా మహిళలకు శారీరక దృఢత్వం,రన్నింగ్ రేసులు, వర్టికల్ రోప్ క్లైమ్బింగ్ మనుగడ పద్ధతులు, యుద్ధ తంత్ర కళ యందు పోరాట నైపుణ్యాలు, పేలుడు పదార్థాల శిక్షణ మరియు అన్ని రకముల వెపన్ ట్రైనింగ్, ముఖ్యంగా అధునాతన టెక్నాలజీ తో కూడిన వెపన్ లను ఉపయోగించి ఫైరింగ్ చేయడం, వెపన్ హ్యాండ్లింగ్, ఫీల్డ్ సిగ్నల్స్, మ్యాప్ రీడింగ్ మరియు మ్యాప్ లేకుండా నావిగేట్ చేయడం,ఆకస్మిక వ్యూహాలు లక్ష్యసాధన,శత్రువుల కదలికలు అడవి సంకేతాలను చదవడం, నిఘా పద్ధతులు,ఆకస్మిక దాడి మరియు ఎదురు దాడి కసరత్తులు, రహస్య స్థావరాలపై దాడులు చేయడం వంటివి నేర్పించారు అంతేకాకుండా ఒక్కొక్కరిని ఒక్కో విభాగం లో నిష్ణాతుల్ని చేయడం రిగిందన్నారు...కొంతమంది యుద్ద తంత్ర కళ యందు నైపుణ్యం,మరి కొంతమంది ఫీల్ సిగ్నల్స్ నందు ఇంకొంతమంది ఫైరింగ్ యందు మరి కొంతమంది నిఘా వ్యవస్థ యందు కఠోర శిక్షణ ఇచ్చి వారిని ఆయా విభాగాల యందు నిష్ణాతులుగా ఒక స్పెషల్ టీం గా తయారు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు

# ఇంద్రవెల్లి అమరవీరులకు మంత్రి సీతక్కతో కలిసి నివాళులర్పించిన ఆత్రం సుగుణక్క

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 20 (నిజం చెపుతాం)ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి అమరవీరుల 44వ సంస్మరణ దినోత్సవంను ఆదివారం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించించింది. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్కతో పాటు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క,పలువురు ప్రజా ప్రజాప్రాతినిధులు, అధికారులు, ఆదివాసీలు హాజరయ్యారు. ఇంద్రవెల్లి స్థూపం వద్ద మంత్రి సీతక్కతో కలిసి సుగుణక్క అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అంతకుముందు ఆదివాసీలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో సుగుణక్క పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో సుగుణక్క మాట్లాడుతూ.. 43 ఏళ్ల తర్వాత ఈ ఏడాది ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి అమరవీరుల స్మృతి వనానికి కోటి రూపాయలు నిధులను కేటాయించడం జరిగిందని అన్నారు. అమరవీరుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.

# ఇసుక,మట్టి తరలింపుకు అనుమతివ్వం

**- తాహసిల్దార్ వినయ్ సాగర్..**

మాద్గుల ఏప్రిల్ 20 (నిజం చెపుతాం) మండలంలో మొరం,నల్లమట్టి,ఎర్రమట్టి, ఇసుక తరలించడానికి అనుమతులు ఇచ్చేది లేదని తాహసిల్దార్ వినయ్ సాగర్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలోనైనా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనుల కొరకు ఇసుక,మట్టికి సంబంధించిన అనుమతులు మైనింగ్ అధికారుల వద్ద తీసుకోవాలి. తనకు మట్టి ఇసుక కొరకు అనుమతి ఇచ్చే అధికారం లేదని ఆయన చెప్పారు. అక్రమంగా మట్టి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కొరకు మండలంలోని ఏ గ్రామంలోనైనా సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, గ్రామపంచాయతీ భవనాలు, ప్రభుత్వ పాఠశాలల భవనాలను నూతనంగా నిర్మించే సంబంధిత



కాంట్రాక్టర్లు అనుమతులు ఉన్నచోట మట్టి,ఇసుక తెచ్చుకోవాలి తప్ప తనను అనుమతుల కొరకు ఇబ్బందులకు గురి చేయొద్దని ఆయన సూచించారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు రౌతు కాటం గౌడ్ మృతి

ఎమాద్గుల,ఏప్రిల్ 20(నిజం చెపుతాం): మాద్గుల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు రౌతు కాటం గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం హైదరాబాదులోని యశోద వైద్యశాలలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్,మాద్గుల తాజా మాజీ ఎంపీటీసీ కొత్త పాండు గౌడ్ కాటం గౌడ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు కుమారుడు ఉన్నట్లు గ్రామస్తులు చెప్పారు.




# వక్ఫ్ బిల్లులో సవరణలు వద్దు అంటూ హాఫిజ్ పెట్ లో భారీ ర్యాలీ






శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫిజ్ పెట్ ఏప్రిల్20( నిజంచెపుతాం న్యూస్ )కొండాపూర్ డివిజన్ న్యూ హాఫిజ్ పెట్ సుభాష్ చంద్రబోస్ నగర్ హజరత్ గౌసేపాక్ చిల్లా దగ్గర నుంచి ముస్లిం నాయకులు పెద్ద ఎత్తున వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా

భారీ ర్యాలీ నిర్వహించుకుంటూ హాఫిజ్ పెట్ మెయిన్ రోడ్ లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఈ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు ఈ బిల్లును తక్షణమే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు వక్ఫ్ ఆస్తి అంటే ముస్లిం చేత ముస్లింల సంక్షేమం కొరకు దానం చేయబడిన ఆస్తి భూమి, భవనం,నగదు, నగలు ఇది పూర్తిగా ధార్మికమైనది వక్ఫ్ బోర్డు పని ఏమిటంటే ముస్లిం చేత ముస్లింల సంక్షేమం కొరకు దానం చేసిన ఆస్తులను ముస్లింల ద్వారా సంరక్షించి దాతల ఇష్టానుసారం నిర్వహించడం ఇది పూర్తిగా ముస్లింలకు సంబంధించినదే ఇందులో ఎలాంటి సందేహం లేదు అందరూ తప్పనిసరిగా ఒప్పుకోవాల్సిందే తమ ఆదాయ వ్యాయాలను పూర్తిగా తమ ఆదాయంతోనే నిర్వహించుకునే సంస్థ. ఈ బోర్డు లోని ఉద్యోగుల జీతభత్యాలు నిర్వహణ ఖర్చులు అన్నీ బోర్డు ఆదాయం నుంచే చెల్లించబడతాయి వక్ఫ్ ఆస్తులన్నీ కూడా ఎవరో ముస్లిం దాతలు ఎప్పుడో తమ ఇష్ట ప్రకారం ముస్లిం సమాజం కోసం త్యాగం చేసి దానం చేసిన ఆస్తులే కానీ ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు కావు ఉదాహరణకు స్కూల్ కొరకు అలాగే ఆసుపత్రి కొరకు లేదా ప్రార్థన స్థలం అందుకోసమే ఉపయోగించాలి. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు అని కొత్తగా ప్రవేశపెట్టింది దీనిని ముస్లిం సమాజం పూర్తిగా నిషేధిస్తుంది వక్ఫ్ బోర్డు గురించి కొన్ని అపోహలు బోర్డు అనేది ఎవరి ఆస్తిను దోచుకున్న సంస్థ, ఆ దోపిడీని ఆపాలి ఆస్తులను కాపాడాలి అన్నట్లుగా ఒక పుకారు సృష్టించి ఆ తర్వాతనే ఈ చట్టం చేయబడింది. ప్రధాని నరేంద్ర మోడీ అంటున్నారు వక్ఫ్ ఆస్తులతో మేము పెద ముస్లింలకు న్యాయం చేస్తాం పేదరికాన్ని తగ్గిస్తాము ముస్లింలు టైర్ పంచర్ చేసుకొని జీవిస్తున్నారు అలా కాకుండా ముస్లిం సమాజాన్ని అభివృద్ధి చేస్తామని మాట్లాడిన మాటలకు భిన్నంగా మీరు మరి మీ తోటి నాయకులు ప్రవర్తిస్తున్నారు గత పది సంవత్సరాల్లో మీరు ముస్లిం సమాజానికి చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలి? గత పది సంవత్సరాల్లో ముస్లింలను కించపరుస్తూ కాలరాస్తూ వాళ్ళ మనోభావాలతో ఆడుకుంటున్న మీ ప్రభుత్వం ఈరోజు ముస్లింల అభివృద్ధి గురించి మాట్లాడడం వినడానికి వింతగా ఉంది. వక్ఫ్ సవరణ బిల్లు 2025 పార్లమెంట్లో ఏప్రిల్ 3న ఆమోదం పొంది ఏప్రిల్ 5 రాష్ట్రపతి సమ్మతితో చట్టంగా మారింది ఈ చట్టం వక్ఫ్ చట్టం 1995ని వివరిస్తుంది అందులో చేయబడిన సవరణల్లో ముఖ్యమైనవి 1,వక్ఫ్ ఆస్తులను ఆరు నెలల్లో డిజిటల్ గా నమోదు చేయడం తప్పనిసరి 2,వక్ఫ్ బై యూజర్ నిబంధనను తొలగించడం, 3,వక్ఫ్ బోర్డులు తమకు చెందిన మస్జీదులు,స్మశానాలను,మొదలగునవి ఆస్తులను వక్ఫ్ గా ప్రకటించే అధికారాన్ని కుదించడం,4,వక్ఫ్ బోర్డులో ముస్లిం మహిళలు మరియు ముస్లిమేతరులను నియమించవచ్చు 5,వక్ఫ్ ఆస్తుల వివరాలను వాటి పరిష్కారాన్ని కలెక్టర్ల వంటి ప్రభుత్వ అధికారులకు బదిలీ చేయడం 6, ముసల్మాన్ వక్ఫ్ రద్దు చేయబడింది. ఇక్కడ ప్రధాన ప్రశ్న ఈ 2025వక్ఫ్ సవరణ చట్టం ముస్లిం సముదాయాలకు ఏదైనా ఉపయోగకరమా? అంటే లేదనే చెప్పవచ్చు అలాంటప్పుడు ఎందుకు ఈ బిల్లు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది దీనివల్ల ముస్లింలు నష్టపోవడం తప్ప మరొకటి లేదు ఆరు ప్రధాన మార్పులతో ముస్లిం సమాజానికి ఏ విధమైన ప్రయోజనాలు లేదనే 100% ముస్లింల అభిప్రాయం. ఇక ఎవరి కోసం ఈ చట్టం అనే ప్రశ్న మొదలవుతుంది ఇంతేగాక అనేక నష్టాలు ముస్లిం సమాజానికి ఈ చట్టం ద్వారా జరుగుతాయని ముస్లిం సమాజమంతా నమ్ముతుంది వక్ఫ్ బోర్డుల నుంచి అధికారాన్ని ప్రభుత్వ అధికారులకు బదిలీ చేయడం భారత రాజ్యాంగం ఆర్టికల్ 25-26 కింద హామీ ఇవ్వబడిన ఉత స్వీయ పాలసీ దెబ్బతీస్తుందని విఫక్ష నాయకులు మరియు ముస్లిం సంస్థలు వాదిస్తున్నాయి కలెక్టర్లకు వక్ఫ్ స్థితిని నిర్ణయించే అధికారం ఇవ్వడం వల్ల ఏకపక్ష నిర్ణయాలు లేదా సముదాయతర ఆసక్తులకు అనుకూలంగా నిర్ణయాలు జరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భూమి యజమాన్యంపై చారిత్రక ఉద్రిక్తలు నేపథ్యంలో అనేక అవకతవకలు జరిగి వీలుంది. 1923 ముసల్మాన్వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయడం సంప్రదాయ వక్ఫ్ ఆచారాలను మార్చడం ఇస్లామీయ వారసత్వాన్ని బలహీన పరుస్తుందని ముస్లింలు భావిస్తున్నారు. కొన్ని లక్షలకు పైగా నమోదు వక్ఫ్ ఆస్తులు మరియు చాలా నమోదు కానివి ఉన్న నేపథ్యంలో ఆరు నెలల నమోదు గడువు వనరుల కొరత ఉన్న బోర్డులను అధిక భారంతో నష్టపరుస్తాయి ఇది చట్టబద్ధమైనవక్ఫ్ లను మినహాయించి పేద ముస్లింవక్ఫ్ ఆస్తులపైన ప్రభావం చూపుతుంది. వక్ఫ్ బై యూజర్ ఇప్పటికే మస్జిద్లుగా స్మశానాలుగా దర్గాలుగా ఉండి రిజిస్టర్ కాకుండా ఉన్నప్పటికీ వాటి స్వభావారీత్యా వక్ఫ్ ఆస్తులుగా పరిగణించడం నిబంధనలను తొలగించడం వల్ల చారిత్రాత్మకంగా ముస్లింలు ఉపయోగించే అనేక ఆస్తులు మస్జిద్లు స్మశానవాటికలు వంటివి రికార్డులు లేకుండా ఉంటే వాటిని వక్ఫ్ ఆస్తులుగా గుర్తించకుండా ప్రభుత్వం జప్తు చేసే అవకాశం ఉందని ముస్లింలందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ముస్లిం హక్కులపై ఆంక్షలు కొత్త చట్టం ప్రకారం కనీసం ఐదు సంవత్సరాలు ఇస్లాం పాటించిన వ్యక్తి వక్ఫ్ సృష్టించగలరని నిబంధన విధించడం ద్వారా కొత్తగా ఇస్లాంను స్వీకరించిన వారి హక్కులను హరిస్తుంది ఇది రాజ్యాంగంలోని మత స్వేచ్ఛ ఆర్టికల్ 25కి విరుద్ధమని పేర్కొంటున్నారు ఈ చట్టం భారతదేశపు లౌకిక సూత్రాలను వ్యతిరేకంగా ఉందని ముస్లిం వ్యక్తిగత చట్టాలను గౌరవించే షరియత్ అపల్లికేషన్ యాక్ట్ 1937 ను ఉల్లంఘిస్తుందని ఇది ముస్లిం సముదాయం యొక్క సాంస్కృతిక మరియు ధార్మిక గుర్తింపును బలహీన పరుస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ చట్టం ద్వారా ప్రభుత్వం సమాజంలో విభజన సృష్టించి ముస్లిమేతర సముదాయాలను ముస్లింలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని ఇది దేశంలో శాంతి భద్రతలను దెబ్బతీసేలా ఉంది అని అంటున్నారు ముస్లిం సంఘాలు ఈ చట్టాన్ని ముస్లిం సముదాయ ఆస్తులు హక్కులు మరియు మత స్వేచ్ఛపై దాడిగా భావిస్తున్నారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం ఓల్డ్ హాఫిజ్ పెట్ వరకు పాదయాత్రగా కొన్ని వేల సంఖ్యలో ముస్లిం పెద్దలు సయ్యద్ తాహెర్, మహమ్మద్ బషీరుద్దీన్, సాజిద్, హనీఫ్, ఖాసీం, షేక్ ఖాజా పాషా, షేక్ జలీల్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, మహమ్మద్ జలీల్ జలీల్, షేక్ ఇస్మాయిల్, మహమ్మద్ ఫహీముద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**- గోళ్లపాడు గ్రామ శాఖ**

పాలేరు ఏప్రిల్ 20 నిజం చెపుతాం న్యూస్,,పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామం లో మండల నాయకులు సుందరరామిరెడ్డి గార్లసైదులు ఆధ్వర్యంలో నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాలేరు ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ హజ్రరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ప్రజలకు చేసిన సేవలను వివరించారు అలాగే స్వర్గీయ నందమూరి తారక రామారావు పేద ప్రజలకు కిలో2 బియ్యం జనతా వస్త్రాలు రైతులకు 50 రూపాయలకే కరెంట్ ఇచ్చారని వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మల్లెంపాటి లహరిన్ , కోటగిరి ఉపేందర్ , మద్దిరాంరెడ్డి , గజ్జెల శ్రీనివాస్



, కోటగిరి రాజు , క్రిష్ణమాచారి ఆంజనేయులు , వేమిశెట్టినవంశీ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

బోనకల్ : ఏప్రిల్ 20. నిజం చెపుతా%శీ%: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది. కేక్ కటింగ్ చేసి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే తనదైన ముద్ర వేసుకున్న విజినరీ లీడర్, గొప్ప దార్శనీయుడు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, అమరావతి సృష్టికర్త, 40 సంవత్సరాల రాజకీయ ఉద్దండుడు, నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, తెలుగు రాష్ట్రాలకు తన సుపరిపాలన అందిస్తూ, ప్రపంచ దేశాలలో కూడా తెలుగువారి స్థానాన్ని పటిష్టపరిచేలాగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నందమూరి సత్యనారాయణ, మైనేని రవికుమార్, మరీదు బరకయ్య, గంగుల శ్రీనివాసరావు,ఏసుపోగు నాగేశ్వరావు,



తూము పురుషోత్తం మండేపూడి గోర్కే, సాధినేని సీతారామకృష్ణ,బంధం రంగయ్య, సంద్ర ప్రసాద్, యనమద్ది యాదయ్య రావూరి మంగయ్య మామిళ్ళ నరసింహారావు, బండి రామారావు,వనమా హరిబాబు, గుడారి వెంకయ్య, దుగ్గి భద్రయ్య, మామిళ్ళ కొండల రావు, గుడిపూడి అప్పారావు, తాత శ్రీనివాసరావు, మోదేపల్లి శ్రీనివాసరావు, కోట గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.